
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 50 విశాఖపట్నం శుక్రవారం 28 అక్టోబరు 2022 8 పేజీలు వెల : 5.00

## విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ...

# మరో ముందడుగు

## నెల్లూరులో జెన్ కో యూనిట్ జాతికి అంకితం చేసిన జగన్





నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి: విద్యుత్ ఉత్పత్తి రంగంలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని ఏపీ సీఎం వైఎస్ జగన్ చెప్పారు. నెల్లూరు జిల్లలోని ముత్తకూరు మండలం నేలటూరులో ఏపీ జెన్ కో మూడో యూనిట్‌ను ఏపీ సీఎం వైఎస్ జగన్ గురువారం నాడు జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. అత్యాధునిక టెక్నాలజీతో ఈ ప్లాంట్ ను నిర్మించినట్టుగా ఆయన చెప్పారు. వైఎస్ఆర్ శ్రీకారం చుట్టిన ప్రాజెక్టును ప్రారంభించడం తన అదృష్టంగా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన 326 కటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టుగా సీఎం గుర్తు చేశారు. మరో 150 కుటుంబాలకు నవంబర్ లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు సీఎం జగన్ ధన్యవాదాలు చెప్పారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో తప్పుడు హామీలు ఇచ్చారన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే చంద్రబాబు నాయుడికి ఈ హామీలు గుర్తుండవని సీఎం ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతంలోని 16,218 మత్స్యకారేతర కుటుంబాలకు ప్రభుత్వం రూ. 35.74 కోట్ల సహాయం చేసిందని చెప్పారు. స్థానికుల కోసం ప్రత్యేకంగా రూ. 25 కోట్లతో జెట్టీని నిర్మిస్తున్నట్టుగా సీఎం జగన్ హామీ ఇచ్చారు. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని సీఎం జగన్ చెప్పారు. ఈ ప్రాంత మత్స్యకారులకు రూ. 25 కోట్లతో ప్రత్యేక జెట్టీని ఏర్పాటు చేస్తామన్నారు.

## ట్రెవర్ నోహ్ సవాలును...

# బ్రిటన్ ప్రధాని ఎదుర్కొగలరా ..!




లండన్ ప్రజాపాలన ప్రతినిధి: బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ ప్రముఖ వ్యాఖ్యాత ట్రెవర్ నోహ్ సవాలును ఎదర్కొగలరా అనే అంశంపై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. "బ్రెగ్జిట్ అంటే దేశాన్ని తిరిగి బ్రిటన్‌లోని తెల్లవారికి అప్పగించడం కానీ.. ఇక్కడ దానికి విరుద్ధంగా జరుగుతోందని, భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి దేశాన్ని ముందుకు నడిపేందుకు బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యారు" అని అమెరికన్ టివిలో ప్రసారమయ్యే 'డైలీ షో' కార్యక్రమంలో వ్యాఖ్యాత ట్రెవర్ నోహ్ ఎద్దేవా చేశారు. జోక్స్‌లో భాగంగా రిషిసునాక్ బ్రిటన్‌ను భారత్‌కు విక్రయిస్తారేమోనని బ్రిటీష్ వారు భయపడుతున్నారని పేర్కొన్నారు. వ్యంగ్యం సాధారణంగా వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. బ్రెగ్జిట్ ప్రచారానికి నాయకత్వం వహించిన కన్జర్వేటివ్ పార్టీ సిద్ధాంతాలను రిషి సునాక్ బలంగా విశ్వసిస్తారు. ప్రజల విశ్వాసం పొందేలా ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, చిత్తశుద్ధితో నడుపుతానని రిషిసునాక్ పేర్కొన్నారు. కానీ ఇది తేలికైన వ్యవహారం కాదు. బ్రిటన్‌లో అనిశ్చితికి, పెట్టుబడులు క్షీణించడానికి కారణం బ్రెగ్జిట్ ఒప్పందం నుండి వైదొలగడమేనని వారు వాదిస్తున్నారు. బ్రిటన్ జాతీయ రుణం దాని జిడిపిలో 100 శాతానికి దగ్గరగా ఉంది. రిషిసునాక్ ప్రధాని అయిన తర్వాత తన ప్రారంభ ప్రసంగంలో.. బ్రిటన్‌లోని తదుపరి తరంపై భారం పడకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఏడాది తర్వాత ఎన్నికలకు వెళ్లనున్న బ్రిటన్‌లో.. రిషిసునాక్‌కు ఇది చాలా కష్టతరమైన టాస్క్ కానుంది. కొన్ని కఠినమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సూచనప్రాయంగా పేర్కొన్నారు. అయితే ఇక్కడ ఏ వర్గాలపై కఠిన ఆంక్షలు విధిస్తారనేది కీలకం కానుంది. అధికద్రవ్యోల్బణం, భారీగా పెరుగుతున్న రుణాల రేట్లు శ్రామిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# లడఖ్‌లో న్యూ ఎయిర్‌ఫీల్డ్‌తో డ్రాగన్ దూకుడుకు చెక్



న్యూఢిల్లీ : సరిహద్దుల్లో చెలరేగుతున్న చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. తూర్పు లడఖ్‌లో చైనా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్న క్రమంలో దాని దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు అదే ప్రాంతంలో నూతన వైమానిక కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది. న్యోమాలో న్యూ ఎయిర్‌ఫీల్డ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. చైనా సరిహద్దు నుంచి 50 కిలోమీటరల్ లోపున కొత్త ఎయిర్‌పీల్డ్ రానుందని, దీన్ని అప్‌గ్రేడ్ చేసిన అనంతరం యుద్ధ విమానాలు, ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్యకలాపాలను సులభంగా చేపట్టవచ్చని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించే ఈ ఎయిర్‌ఫీల్డ్ అందుబాటులోకి వస్తే భారత వైమానిక దళం ఎలాంటి విపత్తును ఎదుర్కొనేందుకైనా వేగంగా ప్రతిస్పందించే వెసులుబాటు కలుగుతుందని ఆ వర్గాలు తెలిపాయి. 2020లో చైనా దుందుడుకు చర్యలకు దిగినప్పటి నుంచి న్యోమా అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్లు, విమానాల పహారా అధికమైంది. ఈ ఎయిర్‌బేస్ అప్‌గ్రేడ్ అయితే సైనిక దళాలు, యుద్ధసామాగ్రిని త్వరగా చేరవేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ బేస్ నుంచి చైనా బోర్డర్‌లో మోహరించిన సైనికులకు సహకరించేందుకు ఐఏఎఫ్‌కు చెందిన చినూక్, అపాచీ హెలికాప్టర్లు నిరంతరం చక్కర్లు కొడుతుంటాయి.

# వైసీపీ ప్రభుత్వంపై నిర్మల ఫైర్



అమరావతి: వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలోని వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో పర్యటించారు. గతంలో నిర్మల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. మత్స్యపురి గ్రామంతో పాటు మరో ఆరు గ్రామాలకు మంచినీటి ఎద్దడిని పరిష్కరించేందుకు 2015లో రూ. 1.25 లక్షల నిధులను మంజూరు చేశారు. అప్పుడు మొదలు పెట్టిన పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆమె మత్స్యపురి గ్రామానికి వచ్చారు. ఈ పర్యటనలో మంచినీటి ఎద్దడిని పరిష్కరించాలని ఆమెను గ్రామస్తులు కోరారు. స్థానికులు నీటి సమస్యను లేవనెత్తడంతో నిర్మాలా సీతారామన్ అవాక్కయ్యారు. నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు 2015లోనే నిధులు మంజూరు చేశామని ఎందుకు సమస్యను పరిష్కరించలేదని అధికారులను పశ్నించారు.

# ఢిల్లీని చెత్తకుప్పగా మార్చేసిన కాషాయ పాలకులు : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కాషాయ పార్టీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. యూపీలోని ఘజీపూర్ డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కేజ్రీవాల్ బీజేపీపై దుమ్మెత్తిపోశారు. బీజేపీ ఢిల్లీని మురికికూపంగా మార్చి చెత్త నింపడం మినహా రాజధానికి చేసిందేమీ లేదని, ప్రజలంతా ఈ విషయం ఆలోచించాలని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) ఎన్నికలకు ముందు ఢిల్లీలోని అతిపెద్ద డంపింగ్ యార్డ్స్‌లో ఒకటైన ఘజీపూర్ ప్రాంతంలోని గార్బేజ్ డంప్‌ను సందర్శించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ పాలనను కేజ్రీవాల్ తప్పుపడుతూ వారు ఢిల్లీలో ప్రతిచోటా చెత్తను వేయడం తప్ప కాషాయ పాలకులు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు.

# గుంటూరు మిర్చికి మస్త్ గిరాకీ

## కోల్డ్ స్టోరేజీల్లో నిల్వలు ఖాళీ.. మేలు రకం క్వింటా రూ.31వేలు



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు మిర్చికి అంతర్జాతీయంగా విపరీతమైన డిమాండ్ పెరిగింది. మిర్చి దిగుబడులపై తెగుళ్ళ ప్రభావం దిగుబడిపై చూపినా.. ధరలు ఎగబాకడంతో రైతులు, వ్యాపారులకు లాభాలపంట పండింది. రైతుల వద్ద ఉన్న మిర్చి సరుకులో మూడొంతులు విక్రయాలు జరిగిన తర్వాత మార్కెట్ ఊపందుకోవడం కొంతమేర బాధాకరం. రైతుల వద్ద నుంచి వ్యాపారుల చేతుల్లోకి మారిన తర్వాత శీతలగిడ్డంగులో సరుకు రేటు అమాంతంగా పెరిగింది. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గుంటూరు మర్చియార్డుకు ఒక గుంటూరు జిల్లా నుంచే కాకుండా పల్నాడు, తెలంగాణ జిల్లాల నుంచి సరుకు దిగుమతి అవుతోంది. ఇక్కడ స్పైసెస్‌పార్కులో లావాదేవీలు జరడగం వ్యాపారులకు మరింత కలిసొచ్చిన అంశంగా చెప్పవచ్చు. పల్నాడు జిల్లా యడ్లపాడు సమీపంలోని మైదవోలులో 125 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సుగంధ ద్రవ్యాల పార్కు ఫలాలు అందుతున్నాయి. పార్కులో సుమారు రూ. 120 కోట్ల వ్యయంతో పలు ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పడంతో ఎగుమతులకు మార్గం సుగమమైంది. సాధారణంగా ప్రతి ఏడాది సీజన్‌లో 30శాతం వరకు మర్చిని ఆశించిన రేటుకోసం శీతలగిడ్డంగుల్లో నిల్వ ఉంచుతారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లోని వందకుపైగా ఉన్న శీలగిడ్డంగుల్లో ఉన్న పదిలక్షల క్వింటాళ్ళ మిర్చి పూర్తిస్థాయిలో విక్రయాలు జరగడం ఇదే తొలిసారి అని వ్యాపారులు చెబుతున్నారు.

**ఇతర రాష్ట్రాల్లో డిమాండ్**

కొద్ది రోజులుగా ధరలు పెరుగుతున్నా ఈ ఏడాది సీజన్‌లో గరిష్టంగా రూ. 18 వేలు దాటలేదు. ఇప్పుడు అన్ సీజన్లో రికార్డు స్థాయిలో ధరలు పెరగడం విశేషం. గతేడాది రాష్ట్ర వ్యాప్తంగా తామర తెగులు సోకి పంట దెబ్బతినీ, దిగుబడి తగ్గడం వల్ల కొన్ని రోజులుగా గుంటూరు మిర్చికి ఇతర రాష్ట్రాల్లో గిరాకీ పెరిగింది. రాష్ట్రంలోని వివిధ కోల్డ్ స్టోరేజీల్లో ఇంకా 10 లక్షల టిక్కీలు నిల్వ ఉన్నాయి. కొత్త సరుకు రావడానికి ఇంకా రెండు నెలలు సమయం ఉంది. దీంతో గతేడాది సాగు చేసిన మిర్చిని కోల్డ్ స్టోరేజీల్లో దాచుకున్న వ్యాపారులు లాభపడ్డారు. గతేడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టు-కొని రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి విస్తీర్ణం 30 శాతం వరకు తగ్గింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 1.80 లక్షల ఎకరాల్లో సాధారణ విస్తీర్ణం కాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 1.40 లక్షల ఏకరాలోనే సాగైంది. ఈ ఏడాది ధరలు గణనీయంగా పెరుగుతున్నా మిర్చి సాగుకు రైతులు ఆచి తూచి వ్యవహరించారు. మరోవైపు ఇప్పటికే దాదాపు 10 వేల ఎకరాల్లో వర్షాలకు పైరు దెబ్బతింది. పల్నాడు జిల్లాలో కూడా కొంత మంది రైతులు మరో నెల రోజులు ఆగిన తర్వాత మిర్చి సాగు వైపు దృష్టి సారించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా అధిక వర్షాలతో ఇబ్బందులు రాకుండా, ఎండ తీవ్రత పెరిగితే తెగులు ప్రభావం అంతగా ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. గుంటూరు మిర్చి యార్డులో బుదవారం ధరలు గణనీయంగా పెరిగాయి. 355 రకం క్వింటాళ్ రూ. 31000 పలికింది.



## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యాప్త పర్యటన తేదీలను ఖరారు చేసిన పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన్ ఐఆర్ఎస్, విఆర్ఎస్

టూర్ ప్రోగ్రాం వివరాలు...
28-10-2022, ఉ.11.30గం.లకు
వేదిక: అంబేద్కర్ భవన్, కర్నూలు
నిర్వాహకులు :నాగరాజు (ఉద్యోగుల సంక్షేమ సంఘం) - 7674825935
బజారన్న (ఎంప్లాయిస్ అసోసియేషన్)- 9440266667
28-10-2022 , సాయంత్రం 4 గం
స్థలం: ఎన్‌గో కాలనీ కోఆపరేటివ్ కమిటీ హాల్
ఆర్గనైజర్ : మల్లీశ్వరుడు (అధ్యక్షుడు, నంద్యాల పార్లమెంట్)- 6300373160
వేదిక: సాయంత్రం 6గం
సంజీవ రెసిడెన్సీ
ఆర్గనైజర్: భాస్కర్ (అధ్యక్షుడు, ఉద్యోగి విభాగం- నంద్యాల పార్లమెంట్, 9849210915
29-10-22 ఉ.10గం.లకు
వేదిక: ఎన్జీవో హోమ్, బద్వేల్
ఆర్గనైజర్: పిచ్చయ్య, ప్రెసిడెంట్ బద్వేల్ అసెంబ్లీ, 9703985927
30-10-2022 ,ఉ.10:00 గం.లకు, వేదిక: గోపి ఫంక్షన్ హాల్ పీలేరు
ఆర్గనైజర్ : బలరాం (స్టేట్ కోఆర్డినేటర్)-9949035309
30-10-2022, సాయంత్రం 4:00గం
నేల మాలతి కల్యాణ మండపం ,పాకాల
ఆర్గనైజర్ : ద్వారక, ప్రెసిడెంట్ చంద్రగిరి అసెంబ్లీ 7569548535
31-10-2022, ఉ.10:00గం.లకు, వేదిక: యూత్ హాస్టల్ తిరుపతి
ఆర్గనైజర్ : పరమ శివన్, రాష్ట్ర వాయిస్ ప్రెసిడెంట్- 9440077239
31-10-22 సాయంత్రం 5:00గం
యూత్ హాస్టల్, షాడో క్యాబినెట్ సమావేశం
ఆర్గ. పరమశివన్, ఉపాధ్యక్షుడు

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బహుజనులందరూ పార్స్ బహుజన యాత్ర ను విజయవంతం చేయాలని పార్స్ జాతీయ కన్వీనర్ శివభాగ్యరావు బహుజన్ ఐఆర్ఎస్, విఆర్ఎస్ పిలుపునిచ్చారు.

## శిక్షణ లు మేధస్సుకు పదును పెడతాయి..



మచిలీపట్నం టౌన్ : అక్టోబర్ 27 ప్రజాపాలన: నేటి మన దేశం ప్రతినిధి. ఉపాధ్యాయ శిక్షణలు మన మేధస్సుకు పదును పెడతాయి అని బందరు రూరల్, అర్బన్ మండల విద్యాశాఖాధికారి ఎం.వి.ఎస్. దుర్గా ప్రసాద్ అన్నారు. గురువారం 3 వ విడత టీచింగ్ అట్ దీ రైట్ లెవెల్ శిక్షణా కార్యక్రమం స్థానిక నగర పాలక సంస్థ బాలికోన్నత పాటశాల( ప్రధాన పార్క్ స్కూల్) లో బందరు రూరల్, అర్బన్ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణలో కోర్స్ డైరెక్టర్ ఎం.వి. ఎస్.దుర్గా ప్రసాద్ పాల్గొని ఉపాధ్యాయ శిక్షణార్థులకి పాఠ్య బోధనలో మెళకువలు తెలిపారు. దుర్గా ప్రసాద్ మీడియా తో మాట్లాడుతూ 3 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు బందరు మండలంలో బోధించే ఉపాధ్యాయులు 212 మంది ,3 బ్యాచ్ లలో ఈ శిక్షణ పొందుతున్నారని అన్నారు. ఎన్.చంద్ర శేఖర్, శ్రీరామ్, భాస్కర రావు లు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒకొక్క బ్యాచ్ లో 70 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నారని అన్నారు. శిక్షణ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సులభతర బోధన, విద్యార్థుల విద్యా స్థాయి పెంపుకి ఈ శిక్షణ దోహద పడుతుందని దుర్గా ప్రసాద్ అన్నారు .3 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు తెలుగు లెక్కలు సబ్జెక్టుల్లో సామర్థ్యాల పెంపుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జగనన్న ప్రభుత్వం విద్యకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని నాడు , నేడు ద్వారా పాటశాల ల దశ, దిశ మార్చడానికి విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది అని అన్నారు . ప్రథమ ఫౌండేషన్, జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల స్థాయిని గుర్తించి బోధన చేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ శిక్షణ వల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని అన్నారు. ఆ స్ఫూర్తితో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని అన్నారు.ఆసరా సంస్థ 2018 లో విద్యా రంగంపై సర్వే నిర్వహించిందని, అన్నారు. ఆ సర్వే లో 3 నుండి 5 తరగతులు చదివే బాల బాలికలు 26 శాతం చద వలేకపోతున్నారని , 12 శాతం వరకు పదాలు గుర్తించలేక పోతున్నారని అన్నారు. కరోనా వల్ల విద్య పై దుష్ప్రభావాల నీడ పడిందని అన్నారు. బాలబాలికలు టి.వి. లకు ప్రభావితులవ్వడం, గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం నిరక్షరాస్యత , విద్యలో వెనకబడడానికి ప్రధాన కారణాలు అని అన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయుల అనుభవాలు రంగరించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇలాంటి శిక్షణా తరగతుల ద్వారా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలకు పదును పెట్టడానికి దోహద పడుతుందని అన్నారు. రాయలసీమ ప్రాంతంలో ప్రయోగాత్మకంగా క్రితం సంవత్సరం ప్రవేశపెట్టి ఈ శిక్షణ ద్వారా విజయవంతం అవ్వడం జరిగిందని అన్నారు .పద్య పఠనం, ఆహ్లాదకర వాతావరణం,అక్షరాల స్థాయి గుర్తింపు, పదాల స్థాయి గుర్తింపు, పేరా స్థాయి, కథా స్థాయి గుర్తింపు ఇత్యాది ప్రక్రియల ద్వారా విద్యార్థుల్లో నిబి డీ కృతమైన అంతర్గత శక్తులు వెలికితీత కి ఇలాంటి శిక్షణలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాటశాల ల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సి.అర్.పి. నంద కిషోర్ పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటి వరకు 348 పనులు మంజూరు: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్ : అక్టోబర్ 27 ప్రజాపాలన :ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న గృహ నిర్మాణం వంటికార్యక్రమాల కింద నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న లేఅవుట్లల అభివృద్ధి, గృహనిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీసీలో పాల్గొని జిల్లా ప్రగతి సీఎస్కు వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గృహనిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంకార్యక్రమంపై ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి గుర్తించిన ప్రజా సమస్యలు వాటి పరిష్కారానికి ప్రతిపాదించిన ప్రాధాన్యతా పనులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో 20 లక్షల వరకు అభివృద్ధిపనులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 383 పనులు అప్లోడ్ చేయగా, వాటిల్లో 348 పనులు మంజూరు చేయగా, 166 పనులు గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో స్పందన అర్జీల పరిష్కారానికి సంబంధించి రీఓపెన్ కేసులు 9 వచ్చాయని, దీనిని ఇంకాతగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల, డిఎం అండ్ హెచ్ఓ డా. గీతాబాయి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, ఏడీ సర్వే గోపాల్రాజ్, డిఇఓ తహేరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి: నెల్లూరు ఎపి జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకణకు వ్యతిరేకంగా ప్రశాంతంగా ఆందోళన చేస్తున్నవారిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇళ్లకు వెళ్ళి ముందస్తు అరెస్టులు చేయడం, నిర్బంధాన్ని ప్రయోగించడం అప్రజాస్వామికం. దీన్ని ప్రజాతంత్రవాదులు నిరసించాలని కోరుతున్నది. అరెస్టు చేసినవారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరు ఏ.పి.జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా గత 9 నెలలుగా కార్మికులు, సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రారంభించి, మొత్తం ప్లాంటును ప్రయివేటుపరం చేయాలని నిర్ణయిస్తున్నారు. దీనికి నిరసనగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయడాన్ని గర్హిస్తున్నది. ముఖ్యమంత్రి రాకకు ముందే నాయకుల ఇళ్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటి అయిపోయింది. నిరసన తెలియజేసే కనీస ప్రాథమిక హక్కును కూడా కాలరాయడం దుర్మార్గం.ఆందోళన చేస్తున్న ఏ.పి.జెన్‌కో పరిరక్షణ కమిటీ కన్వీనర్ యం.మోహన్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామాంకయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సిఎస్ సాగర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, కార్యదర్శి గోగుల శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వి. రామరాజులను, ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి.ఏనాదయ్య, సిపిఐ(ఎం) నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఐ(ఎం) నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తుల కృష్ణయ్య, మరికొంతమంది కార్యకర్తలను అరెస్టు చేశారు. అరెస్టులకు నిరసనగా ధర్నా చేసినవారిని కూడా అరెస్టు చేశారు. అరెస్టు చేసినవారినందరినీ బేషరతుగా విడుదల చేయాలని ఏ.పి.జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంను ప్రయివేటీకరణ ప్రయత్నాలు విరమించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్న ఏపీ జెన్కో అసోసియేషన్







నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి: నెల్లూరు ఎపి జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకణకు వ్యతిరేకంగా ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని APSEB JAOs Association ఖండిస్తున్నది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇళ్లకు వెళ్ళి ముందస్తు అరెస్టులు చేయడం, నిర్బంధాన్ని ప్రయోగించడం అరెస్టు చేసినవారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరు ఏ.పి.జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా గత 9 నెలలుగా కార్మికులు, సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రారంభించి, మొత్తం ప్లాంటును ప్రయివేటుపరం చేయాలని నిర్ణయిస్తున్నారు. దీనికి నిరసనగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలను, నాయకులను అరెస్టుచేయడాన్ని గర్హిస్తున్నది.ముఖ్యమంత్రి రాకకు ముందే నాయకుల ఇళ్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటి అయిపోయింది. నిరసన తెలియజేసే కనీస ప్రాథమిక హక్కును కూడా కాలరాయడం దుర్మార్గం.

**ఆందోళన చేస్తున్న ఏ.పి.జెన్‌కో పరిరక్షణ కమిటీ కన్వీనర్**

యం.మోహన్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామాంకయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సిఎస్ సాగర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, కార్యదర్శి గోగుల శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వి. రామరాజులను, ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి.ఏనాదయ్య, సిపిఐ(ఎం) నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఐ(ఎం) నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తుల కృష్ణయ్య, మరికొంతమంది కార్యకర్తలను అరెస్టు చేశారు. అరెస్టులకు నిరసనగా ధర్నా చేసినవారిని కూడా అరెస్టు చేశారు.అరెస్టు చేసినవారినందరినీ బేషరతుగా విడుదల చేయాలని ఏ.పి.జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంను ప్రయివేటీకరణ ప్రయత్నాలు విరమించాలి

## నూజివీడులో నడిచే స్పీడ్ బ్రేకర్లు




నూజివీడు అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:గోమాతలుగా పిలుచుకునే ఆవులను పసుపోషకులు రోడ్లపైకి వదిలి వేయడంతో నిత్యం పాదచారులు వాహన చోదకులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థానిక మున్సిపల్ అధికారులు ఈ విషయమై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో సమస్య మరింత జటిలమయ్యిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే మరమ్మతులకు నోచుకోని పెద్దపెద్ద గుంతలతో ఉన్న రోడ్లు ఒకపక్క మరో పక్క గుంపులు గుంపులుగా గోవుల మందలు ఉన్నచోట నుండి అంగుళమైన కదలకుండా నిలుచుని ఉండడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆక్రోసం వెళ్లగక్కుతున్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్, వాహన చోదకులకు హెల్మెట్ ఉందో లేదో పరిశీలిస్తూ పనిష్మెంట్ ఇస్తున్నారు కానీ, సాఫీగా ప్రయాణం సాగేందుకు రోడ్లపై గుంతలు నింపడం కానీ, రోడ్లపైనే నిలుచుని ఉండే గోవులను తరిమి కొట్టడం కానీ ఏ ఒక్క అధికారి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ పరిధిలోని ప్రధాన రహదారుల వెంబడే కాక సందు గొందులలో సైతం నిలుచుని, పడుకొని కదలకుండానే గోవుల మందలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. గోగుల యజమానులకు నోటీసులు అందించడం, స్పందించకుంటే గోవులను బహిరంగ వేలం వేయడం ద్వారా రోడ్లపైకి వీటి రాకను నివారించవచ్చని వాహన చోదకులు సూచిస్తున్నారు. కాదంటే గోవుల యజమానులకు నిత్యం జరిమానాలు విధిస్తూ ఉంటే వాటి రాకను కట్టడి చేయగలరని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సిరిపల్లి క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన జడ్పిటిసి సభ్యులు, గన్నవరపు



అయినవిల్లి:అక్టోబర్27, ప్రజాపాలన ప్రతినిధి.:పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపల్లి క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులను ఉద్దేశించి అయినవిల్లి జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు మీరు మంచి నైపుణ్యముతో ఈ అయినవిల్లి మండలానికి మంచి ప్రైస్ తీసుకువచ్చి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు జగనన్న కోరుముద్దలు భోజన సదుపాయము ఏర్పాటు చేస్తున్నారు విద్యార్థినీ విద్యార్థులలో పౌష్టిక మైనటువంటి ఆహారము తీసుకొని ఆరోగ్యవంతంగానూ శారీరకముగాను వేదస్సును పెంపొందించుకొనుటకు ఈ మధ్యాహ్న భోజన పథకం ఎంతో తాట్పాట్నిస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగనన్న గోరుముద్దులు అనే పౌష్టికాహారము మీకు సరఫరా చేస్తున్నారు దీన్ని సద్వినియోగం చేసుకుని మీరు ఆరోగ్యవంతుడిగాను ఈ క్రీడా ఉత్సవాలలో మంచి ప్రైస్ తీసుకువచ్చి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తారని జెడ్పిటిసి గారు కొనియాడినారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు, సర్పంచ్ కుడుపూడి శాంతా వతి, కుడుపూడి విద్యాసాగర్, ఎంపీటీసీ లు యడ్ల కిరణ్ బాబు, రమణాతి వెంకటలక్ష్మి రాంబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రమణతి నాగేశ్వరరావు, బొక్క చంటి, మందపాటి శివశంకర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీమతి దుర్గాదేవి, %ూ జు ు% లు సత్యానందం, సుబ్రహ్మణ్యం, రమేష్, ఇతర స్కూల్స్ పీఈటి మాస్టర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వైద్యులు నియామకం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 27:మండల కేంద్రమైన గోకవరంలో స్థానిక పశు సంమర్ధ్యక శాఖలో ఉన్న డాక్టర్ బదిలీపై వెళ్లడంతో ఆ పోస్టులో డాక్టర్ ఇన్చార్జినివెయ్యాగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబులను కలసి సమస్య తెలపగా గురువారం ఎంపీపీ రాజమండ్రి పశువర్ధక శాఖ డిడి ని కలిసి సమస్య తెలపగా డిడి డాక్టర్ సత్యనారాయణ స్పందించి వారంలో ఆరు రోజులు డాక్టర్ను నియమించారు దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు అదే రీతిగా డాక్టర్ ప్రదీప్ సుందర్ ని వారంలో రెండు రోజులు నియమించిన డి సి హెచ్ ఎస్ శాంత్ కుమారిని డాక్టర్ ను నియమించినందుకు కృతజ్ఞతగా గురువారం రాజమండ్రి వెళ్లి స్వీట్స్ ఇచ్చి ఆమెను అభినందించారు

## కోదండ రామ మందిరం నందు విగ్రహ ప్రతిష్ట



మచిలీపట్నం కల్చరల్ : అక్టోబర్ 27 ప్రజాపాలన:మచిలీపట్నం గురువారం నిజాంపేటలో వేంచేసి ఉన్న కోదండ రామ మందిరం నందు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహించారు. రుత్వికుల ఆధ్వర్యంలో పాలకుర్తి నాగ దుర్గా వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, సూర్యకుమారి దంపతులు మరియు కేశన మహేష్ బాబు స్వాతి వెంకట నాగవల్లి దంపతులు పీటలపై కూర్చొని శాంతి కళ్యాణం నిర్వహించారు. అనంతరం పేదవారికి దుప్పట్లు పంపిణి కార్యక్రమం జరిగింది.అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ మరియు భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు..

## విద్యార్థుల భవిష్యత్తుకు క్రీడలు మరింత అవసరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నటువంటి పాఠశాల, హాస్టల్ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై మరింత ఆసక్తి చూపిస్తున్నారు, రోజు ఈ మైదానంలో 50 నుండి 100 మంది వరకు పిల్లలు అనేకమైన విభాగాలలో, సాధన చేస్తూ శిక్షణ పొందుతున్నారు, కానీ ఈ మైదానంలో సరైన క్రీడా సామాగ్రి లేక నిరాశ చెందుతున్నారు, వారికి కావలసిన పరికరాలను యజమాన్యం ఏర్పాటు చేసినట్లు అయితే వారు మరింత బలంగా క్రీడల్లో, రాకటుదేలి ఉన్నతమైన శిఖరాలను అధిరోహిస్తారు,దానికి ఉదాహరణగా మొన్న జరిగిన క్రీడల్లో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు రాణించి, అర్హత సాధించారు, ఈ సందర్భంగా విద్యార్థులు తమ యొక్క ఆనందాలను తెలియజేస్తూ మాకు క్రీడా మైదానంలో కావలసినటువంటి క్రీడా పరికరాలు మాకు అందించి చక్కని ప్రోత్సాహం అందిస్తే ఇంకా క్రీడల్లో మెరుగ్గా రాణిస్తామని , ఉన్నతమైన శిఖరాలను అధిరోహిస్తామని, పాఠశాలకు మరెన్నో బహుమతితో పాటు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తామని హాస్టల్ పాఠశాల విద్యార్థులు స్థానిక విలేకరులకు తెలిపారు.

## స్కూల్ పిల్లల కోసం బస్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్టార్ కృష్ణ అన్న




ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని కందాడు పంచాయతీ గ్రామం నందు శివగిరి ఎస్టి కాలనీ నందుస్కూల్ కి వెళ్తున్న పిల్లల కోసం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు ఆదేశాలతో అంబేద్కర్ స్టార్ కృష్ణ అన్న గారు మరియు గునెరి కిశోరె కుమార్ రెడ్డి గారు బస్సును ప్రారంభించడం జరిగినది సుమారుగా ఐదు కిలోమీటర్ల దూరం నడుచుకొరోడ్లో కొచ్చి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఉండేది ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి తెలియజేయడం వెంటనే స్పందించి బస్సు వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో. జడ్పిటిసి తిరుమలయ్య . స్టార్ కృష్ణ .సింగిల్ విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్. వైస్ ఎంపీపీ జనార్దన్ రెడ్డి మండల అధ్యక్షుడు గురువారెడ్డి. మహిళా అధ్యక్షురాలు మంచు సురేఖ. మండల నాయకులు మేర్లపూడి రాజేంద్రన్ . మండల నాయకులు మేర్లపూడి మణి. ఎంపీటీసీ భాస్కర్. ఎండి పుత్తూరు సర్పంచ్ మోహన ప్రియ. మడిబాక సర్పంచ్ చంగల్ రాజు.గ్రామస్తులు శేఖర్ రాజు. వెంకటేష్. విజయ్ కుమార్. జెడియ రాజు. సాంబ. మరియు ఏర్పేడు మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ వెంకటగిరి శ్రీహరి రాయల్ .గ్రామస్తులు పాల్గొన్నారు

## డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి : సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు



చిలకలూరిపేట , ప్రజాపాలన ప్రతినిధి : రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ,ధ్రువపత్రాలు పొంది ఉండాలని చిలకలూరిపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు అన్నారు .ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలన ప్రతినిధితో మాట్లాడుతూ ప్రమాదాలను నియంత్రించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలపై అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతారు అన్నారు .ప్రతి పౌరుడు 18 సంవత్సరాలు నిండిన ఎడల డ్రైవింగ్ శిక్షణ పొందిన వారు డ్రైవింగ్ లైసెన్స్ పొందుటకు అర్హులన్నారు .అదేవిధంగా ఆటో ,జీపు ,టాటామేజిక్ ,సంబంధిత వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించిన యెడల అట్టి వాహనాలుపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పోలీస్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై అపరాధ రుసుము విధిస్తామన్నారు .గమ్యం చేరేందుకు వాహనాల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ప్రమాదకరమైన సంఘటనలు ఎదురైనప్పటికీ రక్షణ కొరకు నిర్భయ యాప్ ద్వారా గాని,100 కి మెసేజ్ గాని కాల్ చేయవలసిందిగా తెలిపారు .స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు . పట్టణంలో రాత్రివేళల్లో ప్రజల రక్షణ లో భాగంగా పెట్రోలింగ్ ,పోలీస్ బీట్ నిర్వహించడం వల్ల దొంగతనాలు దోపిడీలు నేరాలు అదుపులో ఉన్నాయని పోలీసులను ప్రజలు అభినందిస్తున్నారు .

## పుత్ర శోకంలో ఉన్న రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు



అయినవిల్లి:అక్టోబర్27, ప్రజా పాలన ప్రతినిధి :పుత్ర శోకం లోఉన్న ,అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గుర్రాల రాంబాబును జనసేన నాయకులు గురువారం పరామర్శించారు. ఈ నెల 22వ తేదీ శనివారం రాంబాబు సోదరుడు కుమారుడు గుర్రాల కృష్ణబాబు ఆకస్మికంగా మృతి చెందాడు. విషాదంలో ఉన్న గుర్రాల కుటుంబాన్ని, ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బాల ప్రసాద్ గురువారం మధ్యాహ్నం రాంబాబు మరియు వారి కుటుంబాన్ని కలిసి ధైర్యంగా ఉండాలని ఓదార్చి ధైర్య పరిచారు. ఈ కార్యక్రమం లో జనసేన వీర మహిళలు రత్నశ్రీ, భాగ్యశ్రీ, మరియు సీనియర్ జనసేన పార్టీ నాయకులు గోపి గార్లు, పాల్గొన్నారు.

## ఎంత ఎత్తుకు ఎదిగినా.... పురిటి గడ్డకు రుణపడి ఉంటా: శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి): ఎంత ఎత్తుకు ఎదిగిన... పురిటిగడ్డకు రుణపడి ఉంటానని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం సాయంత్రం రొంపిచర్ల మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామం బుచ్చిపాపన్న పాలెం లో కోలాహలముగా జరిగింది. పురిటి గడ్డపై గడప గడపకు కార్యక్రమం చెప్పట్టడాని గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటు కొరకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇంటి ఇంటికి వెళ్లి జగనన్న మూడేళ్ల పాలనలో జరిగిన మేలును వివరించారు. గడప వద్దకే సంక్షేమం తీసుకువచ్చిన జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి హాయంలో కనీసం కన్నీటి కూడా చూడని, పట్టించుకోని గ్రామాన్ని తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. సంక్షేమ పథకాలు కోసం రూ. 7,12,00,000 లక్షలు, సిసి రోడ్డు కోసం కోటి 20 లక్షలు, డ్రెయిన్లు కోసం 65 లక్షలు, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్, మంచినీటి చెరువు అభివృద్ధి పనులు, నాడు నేడు ద్వారా స్కూల్ అభివృద్ధి పనులు, ధాన్యం గోడౌన్, ఎలక్ట్రికల్ సబ్స్టేషన్, గ్రావెల్ రోడ్లు, 8.4 ఎకరాలు ఇళ్ళ స్థలాల కోసం కేటాయింపు.. డిజిటల్ లైబ్రరీ తో పాటు వివిధ రకాల అభివృధి పనుల కోసం మొత్తం రూ. 14,08,90,000 కేటాయించడం జరిగింది అన్నారు.ఎంత ఎదిగినా పురిటి గడ్డకు రుణపడి ఉంటాను అని అన్నారు. గ్రామంలో అందరిది ఒకటే మాట, ఒకే బాట అన్నారు. స్వగ్రామానికి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రత్యర్థుల కుట్రలను ముందుగానే పసిగట్టాలి: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట . అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి): ఎన్నికల సమయం దగ్గరపడేకొద్దీ ప్రత్యర్థుల కుయుక్తులు,కుట్రలను ముందుగానే పసిగట్టి దానికి అనుగుణంగా ముందు జాగ్రత్తతో వ్యవహరించాలని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన్ కృష్ణ అన్నారు.స్థానిక నరసరావుపేట పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ గెలుపులో బూత్ కమిటీ ఇన్చార్జ్లే ఎంతో కీలకమని చెప్పారు.మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయని చెప్పారు.బూత్ పరిధిలోని ప్రతి ఓటరునూ కలసి వారి వివరాలను సేకరించాలని చెప్పారు.అంతేగాక టీడీపీ అధికారంలోకి రావటం ఆవశ్యకతను ఓటరుకు వివరించాలన్నారు.ప్రస్తుతం అధికార పార్టీ అస్తవ్యస్త విధానాలతో పడుతున్న ఇబ్బందులను వివరించటంతో పాటు రాష్ట్రం దివాళా తీస్తున్న విధానాన్ని తెలియజేయాలని చెప్పారు.అధిక వసూలు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలన్నారు.ఈ సమావేశంలో హెచ్ ఆర్ డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు,రాష్ట్ర రైతు కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు,జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు,క్లస్టర్ ఇన్చార్జిలు అబ్బూరి శ్రీనివాస్ రావు,దండ శివరామకృష్ణ,గాడిపర్తిసురేష్ కొవ్వూరి బాబు,కావూరి శ్రీనివాస్ రావు,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మాబు,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిద్దల వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చితిరాల బాబు,పొత్తూరి శ్రీనివాస్ రావు,బాషా,హనుమ ప్రసాద్,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకి డా.చదలవాడ అరవింద బాబు ఆర్థిక సహాయం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి)టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19న పల్నాడు జిల్లా నరసరావుపేట, చిలుకలూరిపేట నియోజకవర్గాలలో పర్యటించి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను పరామర్శించటం జరిగింది.ఆ పర్యటనలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గంలో రొంపిచర్ల మండలం ఎడ్వర్ట్ పేట గ్రామానికి చెందిన టీడీపీ అభిమాని సాదం బలరామ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రస్తుతం బలరామ్ విజయవాడలో ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.ఈ సంఘటన పై స్పందించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తీవ్ర గాయాలు పాలైన బలరామ్ వైద్యం నిమిత్తం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ విధంగా మానవతా దృక్పథంతో టీడీపీ అభిమానికి ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందజేసిన డా.చదలవాడను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.టీడీపీ మండల నాయకులు మెట్టు వెంకటేశ్వరరెడ్డి,చదలవాడ శ్రీనివాస్ రెడ్డి,కోనేటి శ్రీనివాసరావు,కొలికొండ కొండలు,డా.చదలవాడ తరపున బలరామ్ కు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఎంఐఎం పార్టీ నేత మస్తాన్ వలి కుటుంబానికి నిత్యావసరాలు అందించిన టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి): ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంఐఎం పార్టీ జిల్లా సెక్రెటరీ షేక్ మస్తాన్ వలి అక్రమ మద్యం,గంజాయి కేసులో రిమాండ్ లో ఉండగా ఇప్పటికే మస్తాన్ వలి కేసు గురించి ఎంఐఎం పార్టీ నేతలు,పలు ప్రజా సంఘాల నాయకులను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వద్దకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తీసుకెళ్ళి మాట్లాడిన విషయం అందరికీవిధితమే.కాగా మస్తాన్ వలి విడుదలకు కావాలసిన ఏర్పాట్లు చేయడమే కాకుండా మస్తాన్ వలి రిమాండ్ నుండి వచ్చే వరకు అతని కుటుంబం పస్తులుండకుండా నిత్యావసరాలు మస్తాన్ వలి కుటుంబానికి డా.చదలవాడ అరవింద బాబు అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మస్తాన్ వలిని విడిపించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని ఏ సమయంలో తమ సహాయ సహకారాలు అవసరమైన తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారుబి



నెల్లూరు పర్యటన నిమిత్తం శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏర్పేడు ZPTC డా,, కావేరి తిరుమలయ్య గారు.




చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ శావల్యాపురం శాఖా వారి ఆధ్వర్యంలో నగదరహిత లావాదేవీలు నిర్వహణలో భాగంగా వ్యాపారస్తులందరికీ బ్యాంకు పరంగా ఉచితంగా క్యూఆర్ స్టాండ్లు అందజేసినట్లు బ్రాంచ్ మేనేజర్ ఇల్లింద్రపర్తి విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సుధీర్ గోపికృష్ణ.. దివ్య ప్రదీప్.. హరిణి.. దీప్తి..మహేష్.. బ్యాంక్ సిబ్బంది రామిరెడ్డి ఉన్నారు.

## పెద్ద మద్దూరు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన



అమరావతి: అమరావతి మండలం పెదమద్దూరు గ్రామం వద్ద 44 కోట్ల రూపాయల తో మంజూరైన అమరావతి నుండి తుళ్ళూరు డబల్ లైన్ రహదారి మరియు పెద్ద మద్దూరు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి శంఖుస్థాపన కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. పెదకూరపాడు నియ్నెజకవర్గం శాసన సభ్యులు నంబూరి.శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖామాత్యులు జోగి.రమేష్,,నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు.శ్రీకృష్ణ దేవరాయులు,,యం.ఎల్.సి.లేళ్ళ.అప్పిరెడ్డి,, తాడికొండ శాసన సభ్యురాలు ఉండవల్లి. శ్రీదేవి, ,గుంటూరు .జి.డి.సి.సి.బాంక్ చైర్మన్ లాల్ పురం రాము పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 28, అక్టోబరు 2022

## హక్కున్న నీటి కోసం యుద్ధం ఎందుకు చేయరు?

కృష్ణాగోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌పై తెలంగాణా నిరంతర ముట్టడి కొనసాగుతూనే ఉంది. తాజాగా కేంద్ర జలసంఘం నుంచి తెలంగాణ రాష్ట్రం వారి సీతారామ ఎత్తిపోతలకి జలసంబంధ అనుమతులు తెచ్చుకున్నారు. 70టీఎంసీల వినియోగానికి అర్జీ చేసుకుంటే 65టీఎంసీలకి అనుమతి లభించింది. తెలంగాణ గోదావరి మీద వారి ప్రాజెక్టుకి అనుమతి తెచ్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌కి అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. కాకపోతే దినపత్రికలో వచ్చిన వివరణ ప్రకారం దిగువనున్న ఆంధ్రప్రదేశ్ అవసరాలను 532టీఎంసీలుగా కేంద్ర జల సంఘం పేర్కొన్నది. ఈ అంచనాకి ఆంధ్రప్రదేశ్ సమ్మతి ఉందో లేదో అన్నది తెలియాలి. కృష్ణా గోదావరి జలాల వినియోగాలకు సంబంధించి తెలంగాణ శరవేగంగా కదులుతుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఈ అంతర్ రాష్ట్ర నదీజలాల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇటువంటి ఉదాసీనత రాష్ట్రానికి నష్టం కలిగించదా? ఆంధ్రప్రదేశ్‌కి మూడు పెద్ద నదుల పరంగా పొరుగు రాష్ట్రాలతో వివాదాలున్నాయి. అవి%--% కృష్ణా, గోదావరి వంశధార. ఆ నదీజలాల లభ్యత, వినియోగాలు, ఆంధ్రప్రదేశ్ వాటా ఎంత అనే అంశాలపై ప్రస్తుతం ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో చూద్దాం. గోదావరి నదికి సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు నిర్దిష్టమైన వాటాలు లేవు. గోదావరి ట్రిబ్యునల్ 1980లో ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తన పరీవాహక ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే మొత్తం నీరు, పై రాష్ట్రాల వాడుకలు పోగా మిగిలి కిందకి వచ్చే నీరు వాడుకోవచ్చు అని చెప్పింది. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద సముద్రం పాలవుతున్న నీరు చాలా ఎక్కువగా కనపడటానికి కారణం పై రాష్ట్రాల ఉపయోగాలు తక్కువగా ఉండటం. ఆంధ్రప్రదేశ్ అత్యంత దిగువ రాష్ట్రం. పై రాష్ట్రాల వినియోగాలు ఎక్కువ అయితే పరిస్థితి ఏమిటన్న అంచనాలు ఎప్పటికప్పుడు అవసరం. పై రాష్ట్రాల, ముఖ్యంగా తెలంగాణ, వినియోగాలపై డేగ కన్ను అవసరం.2004లో వాప్కోస్ వారి అంచనా ప్రకారం 75శాతం విశ్వసనీయతతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి 1430టీఎంసీల లభ్యతని తేల్చారు. 2014లో విభజన సమయంలో కేంద్ర మంత్రుల బృందానికి సమర్పించిన ఇరు ప్రాంతాల గోదావరి నదీ ప్రాజెక్టుల నీటి అవసరాల వివరాల లెక్కలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న ప్రాజెక్టులకు 265టీఎంసీలు, నడుస్తున్న ప్రాజెక్టులకు 336టీఎంసీలు, రాబోయే ప్రాజెక్టులకు 0.12టీఎంసీలు... ఇలా మొత్తం 601టీఎంసీలు. అలాగే తెలంగాణాకు అమలులో ఉన్న ప్రాజెక్టులకు 456టీఎంసీలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 399టీఎంసీలు, రాబోయే ప్రాజెక్టులకు 117టీఎంసీలు... ఇలా మొత్తం 972టీఎంసీలు. ఇద్దరివీ కలిపితే మొత్తం 1573టీఎంసీలు. అంతేగాక ఏపీ 104 టీఎంసీలు, తెలంగాణ 9.50 టీఎంసీల భూగర్భ జలాలను కూడా ఉపయోగించడం జరుగుతుందని తెలియజేశారు. ఇవి 75శాతం విశ్వసనీయతతో నికర జలాలు. ఇవిగాక వరద జలాలతో ఏపీ320టీఎంసీలు, తెలంగాణ 450టీఎంసీల వినియోగానికి ప్రతిపాదనలను సిద్ధం చేశాయి. సీతారామ ప్రాజెక్టుకు అనుమతినిస్తూ కేంద్ర జల సంఘం దిగువ ఆంధ్రప్రదేశ్ అవసరాలను 532టీఎంసీలుగా నిర్ధారించినట్టు ఇందాక ఉటంకించిన పత్రికా కథనం పేర్కొన్నది. కానీ డెల్టా, పోలవరం ప్రాజెక్టుల వినియోగాలను కలిపితేనే 610టీఎంసీలు ఉంది. సీతారామ ప్రాజెక్టు దిగువ 75శాతం విశ్వసనీయత జలాల విడుదలలు 15 టీఎంసీలకు పరిమితం అవుతాయని కూడా కేంద్ర జలసంఘం అంచనా. అంటే ఆంధ్రప్రదేశ్‌కి శబరి సీలేరు ఉపనదుల నీరే లభ్యమవుతుంది. దీని మూలంగా దిగువ ప్రాజెక్టులకు నికరజలాల లభ్యత ఏ విధంగా ఉంటుందీ, ఎటువంటి ప్రభావం పడుతుందనే వాటిపై అధ్యయనం అవసరం. గత అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇరు రాష్ట్రాలు కచ్చితమైన వాటాల నిర్ణయం కోసమై కొత్త ట్రిబ్యునల్ అవసరమని భావించి కేంద్రానికి వినతులు పంపుతామని చెప్పారు. తర్వాత ఇరువురు నిశ్శబ్దాన్ని పాటిస్తున్నారు. ఈ లోపల తెలంగాణ గప్ చుప్‌గా తన పబ్బం గడుపుకుంటోంది. కాళేశ్వరం సీతారామ ప్రాజెక్టులకి కలిపి 290టీఎంసీల వినియోగానికి అనుమతులు తెచ్చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్ నియామకం కోసం కేంద్రం వెంబడి ఎందుకు పడటం లేదు? విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఈ రెండు ప్రాజెక్టుల ప్రతిపాదనలను గోదావరి బోర్డు ముందు, అపెక్స్ కౌన్సిల్ ముందు అనుమతుల కోసం ఉంచాలి. ఈ రెండు చోట్ల తెలంగాణ ప్రతిపాదనలు కొత్త ట్రిబ్యునల్ వాటాలు స్థిరపరచేవరకు నిలుపు చేసేటట్టుగా మోకాలడ్డాలి.కృష్ణా బేసిన్ కొస్తే గత ఎనిమిదేళ్ళుగా తెలంగాణ దాడిని అందరూ గమనిస్తూనే ఉన్నారు. బోర్డు అధీనంలోకి ప్రాజెక్టులివ్వరు. నీటిని ఇష్టానుసారం వాడుకుంటున్నారు. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగించాలని వారి వ్యూహం. విభజన చట్టం ప్రకారం వాటాలు నిర్ణయించే ట్రిబ్యునల్ విచారణ అలా కొనసాగుతూనే ఉంది. దీనికి కారణాలున్నా సత్వర నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌కి అవసరం. ఇప్పుడు అవలంబిస్తున్న ప్రేక్షక పాత్ర వదలి వీధికెక్కి ఎందుకు రచ్చ చేయరు? ఏం తెలంగాణా చేయట్లేదా? ఆంధ్రప్రదేశ్ ఎందుకు జంకాలి? అపెక్స్ కౌన్సిల్ దృష్టికి పదే పదే తెలంగాణ అక్రమాలు, అతిక్రమణలు తెలియచెప్పాలి. అక్కడ సత్వర పరిష్కారం లభించకపోతే సుప్రీంకోర్టులో వాదాంశాలను ఉంచాలి. 'చల్తా హై' అనే భ్రమ నుంచి బయటపడాలి. ప్రస్తుత ట్రిబ్యునల్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున వాదిస్తూ వచ్చిన న్యాయవాది ఎ.కె. గంగూలీ ప్రభుత్వం మారగానే ఆనవాయితీగా రాజీనామా చేశారు. ఆయన బదులు వెంకటరమణి గారు నియమింపబడ్డారు. ఇప్పుడు ఆయన అటార్నీ జనరలుగా వెళ్ళడంతో మూడవ కృష్ణుడు రంగప్రవేశం చేయవలిసి వచ్చింది. గంగూలీ గారిని అడిగి ఉంటే బహుశా కొనసాగటానికి ఒప్పుకొనేవారేమో. ఇటువంటి వ్యాజ్యాలలో కంటిన్యుటీ మేలు. ఉదాహరణకు ఎఫ్.ఎస్.నారిమన్ గారు 2004 నుంచి కృష్ణా జల వివాదాలలో కర్ణాటకకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా ఆయన మారలేదు.మూడవది ఒడిశాతో వంశధార వివాదం. ట్రిబ్యునల్ జూన్ 2021లో తుది తీర్పును ఇచ్చింది. నేరడి బారేజ్ కట్టుకోవచ్చని చెప్పింది. ఒడిశా సుప్రీంకోర్టులో అప్పీలుకి వెళ్ళింది. కాని స్టే లేదు. చీఫ్ సెక్రటరీ గారు ఒడిశా వెళ్ళి ఒక కమిటీకి ఒప్పుకొని వివాదాన్ని అలవోకగా అటకెక్కించేశారు. ఆ కమిటీ సమావేశాలు జరగవు. నేరడి బారేజ్ ముందుకు సాగదు. అయినా ఈ కమిటీ, ట్రిబ్యునల్ నివేదిక గజెట్లో ప్రచురణకి అడ్డం రాకూడదు. రాష్ట్రం ఆ తీర్పు ప్రచురణకై కేంద్రం వెంబడి ఎందుకు పడదు? తెలంగాణ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం ఆఫీసర్లనీ, ప్రజా ప్రతినిధులనీ అక్కడ కూర్చోబెట్టి వెంబడిపడి అనుమతులు తెచ్చుకుంటున్నారు. మరి ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్లు, సీనియర్ ఆఫీసర్లు, ఉత్తరాంధ్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు అలా ఎందుకు చేయరు?ఆంధ్రప్రదేశ్‌లో అంతర్ రాష్ట్ర నదీ జలాల సంగతులు పట్టించుకొనేవారే కరువయ్యారు. జలవనరుల శాఖలో అంతర్ రాష్ట్ర విభాగాన్ని ఒక అనావశ్యక వింగ్‌గా పరిగణిస్తున్నారు.

# ఉత్త కోతలే...!

ఉమ్మడి విజయనగరం జిల్లాలో అపార సాగునీటి వనరులున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడంలో మాత్రం ప్రభుత్వాలు చతికిలపడుతున్నాయి. దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు ఒక కొలిక్కి రాకపోవడమే ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తోంది. అయితే మైదాన ప్రాంతాల కంటే మెట్ట భూములు కూడా అధికం. అక్కడ నీరు తడి అందించాలే కానీ చాలా రకాల పంటలు పండించవచ్చు. కానీ అటువంటి ప్రయత్నాలేమీ జిల్లాలో జరగడం లేదు. నదులు, కాలువలు చెంతన ఉన్న పొలాలకు నీరు అందని దౌర్భాగ్య స్థితి కొన్నిచోట్ల ఉన్నాయి. కాలువల కంటే ఎగువ ప్రాంతంలో ఉండే పొలాలకు నీరు అందడం లేదు. రైతులే వ్యయప్రయాసలకోర్చి మోటార్లు, ఇంజన్లు వేసుకొని నీరు తోడుకోవాల్సి వస్తోంది. అటువంటి చోట ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అటు అధికారులు ప్రతిపాదనలు తయారుచేస్తున్నారు. కానీ నిధులకు మోక్షం కలగడం లేదు. దశాబ్దాలుగా ఇదే సమస్య ఉన్నా దీనికి పరిష్కారమార్గం మాత్రం దొరకడం లేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ మరీ కష్టంగా మారుతోంది. ప్రాజెక్టుల నిర్వహణ చూడరు. చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయరు. చిన్నచిన్న మరమ్మతు పనులకు సంబంధిత అధికారులు, సిబ్బంది చేతిచమురు వదిలించుకోవాల్సి వస్తోంది. డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పాముల పుష్పశ్రీవాణి తోటపల్లి జలాశయంలో మూడు ఎత్తిపోతల పథకాలను మంజూరు చేశారు. దీంతో రైతులు ఎంతగానో సంతోషించారు. కానీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. నాగూరు ఎత్తిపోతల పథకానికి రూ.30 కోట్లు



అవసరమని అంచనా వేశారు. 2,625 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. రూ.32 కోట్లతో చింతలబెలగాం పథకాన్ని పూర్తిచేసి 2,726 ఎకరాలకు సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.30 కోట్లతో తోటపల్లి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 2,649 ఎకరాల భూమికి సాగునీరు అందించాలని భావించారు. వీటికి హైడ్రాలిక్‌లు సైతం మంజూరయ్యాయి. కానీ నిధులకు మాత్రం మోక్షం కలగడం లేదు.

**మూలకు చేరుతున్న పథకాలు**

ఏళ్ల తరబడి నిర్వహణ లేక చాలా పథకాలు మూలకు చేరాయి. పైపులైన్ల నుంచి మోటార్లు, యంత్రాలు పూర్తిగా పాడయ్యాయి. సాలూరు మండలం దండిగాం, కురుకూటి. మక్కువ మండలంలోని లోవరకండి, అనసబద్ర, గొడేవలస ఇలా వందలాది ఎకరాలకు నీరందించే పథకాలు ఇప్పుడు బేల చూపులు చూస్తున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సినప్పుడు ప్రభుత్వాలు స్పదించలేదు. ఇప్పుడు కోట్లాది రూపాయలు పెడితే కానీ మెరుగుపడని పరిస్థితి నెలకొంది.. లోవరకండి ఎత్తిపోతల పథకం దాదాపు 1120 ఎకరాలకు సాగునీరు అందించేది. ఖరీఫ్, రబీల్లో సాగునీటి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడేది. గోముఖీ నదిపై నిర్మించిన పథకాన్ని దశాబ్దన్నర కాలంగా పట్టించుకునే వారు లేకపోయారు. మక్కువ మండలం వెంకటభైరిపురం, సీతానగరం మండలం గాదెలవలస పథకాలు మూలన చేరాయి. రామభద్రపురం మండలం కొట్టక్కి ఎత్తిపోతల పథకం కూడా మూలన చేరింది. అయితే ఇటీవల ఈ పథకాన్ని తిరిగి ఉపయోగంలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు చెబుతున్నా నమ్మశక్యం కావడం లేదు.

**ఖాళీగా ఏపీఎస్ఐడీసీ సిబ్బంది**

గతంలో ఎత్తిపోతల నిర్వహణ బాధ్యతలను ఇరిగేషన్ శాఖ చూసేది. కానీ అటు తరువాత నిర్వహణ బాధ్యత భారంగా మారడంతో ప్రభుత్వం ఏపీఎస్ఐడీసీ శాఖకు అప్పగించింది. ఎత్తిపోతల పథకం ఏర్పాటు నుంచి నిర్వహణ బాధ్యతలు ఆ శాఖే చూడాలి. అయితే ఎత్తిపోతల నిర్వహణ వ్యయం భరించలేక ప్రభుత్వం కొత్త ఎత్తుగడ వేసింది. రైతు సంఘాలకే నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. ఏటా ఖరీఫ్, రబీకి ముందు రైతులు తలో మొత్తం వేసుకొని సాగునీటి అవసరాలు తీర్చుకోవాల్సి వస్తోంది. అయితే ఏటా ఎత్తిపోతలకు సంబంధించి ప్రతిపాదలనలు రూపొందిస్తున్న ఏపీఎస్ఐడీసీ అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. అయితే అదే స్పీడుతో ప్రభుత్వం కూడా జీవోలు, పరిపాలన ఆమోదాలు తెలుపుతోంది. కానీ నిధుల విషయానికి వచ్చేసరికి మొండిచేయి చూపుతోంది. ఏటా ఇదే వరుస. దీంతో రైతులు ఎత్తిపోతల పథకాలపై ఆశలు వదులుకుంటున్నారు.

**ప్రజాధనం వృథా..**

తోటపల్లి కుడి ప్రధాన కాలువపై బొబ్బిలి మండలం రాముడువలస, బలిజిపేట మండలం లోచర్ల వద్ద ఎత్తిపోతల పథకాలు మంజూరయ్యాయి. రూ.26.88 కోట్లతో నిర్మించనున్న ప్రాజెక్టు ద్వారా 2,593 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే లోచర్ల పథకానికి రూ.17.75 కోట్లతో నిర్మించి 1,732 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఏళ్ల తరబడి నిధులు మాత్రం మంజూరు కావడం లేదు. పాచిపెంట మండలం పెద్దగెడ్డ జలాశయంలో ఎత్తి పోతల పథకానికి రూ.1.55 కోట్లు మంజూరు చేశారు. కొంత శాతం పనులు పూర్తి చేసిన తరువాత కాంట్రాక్టర్ పనులు విడిచి పెట్టాడు. దీంతో ఈ పనులు ఏడాదికిపైగా నిలిచిపోయాయి. తిరిగి వేరే కాంట్రాక్టర్‌కు అప్పగించాల్సి ఉన్నా ఆ పనిచేయలేదు. ఇప్పటివరకూ ఖర్చుఏసిన లక్షలాది రూపాయలు వృథా అయ్యాయి.

**మోక్షమెప్పుడు?**

ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తామని ఏళ్ల తరబడి చెబుతున్నారే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. చాలా ఇబ్బందిపడుతున్నాం. చెంతనే కాలువలు, నదులు ఉన్నా.. మెట్ట ప్రాంతాలకు నీరందడం లేదు. ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తే కానీ.. దీనికి ఒక పరిష్కారమార్గం దొరకదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎత్తిపోతల పథకాలను ఏర్పాటుచేయాలి. ప్రభుత్వాలు, అధికారులు కాలయాపనతో గడిపేస్తున్నాయే తప్ప ఎత్తిపోతల పథకాలను నిర్మించడం లేదు. సాగునీటి కోసం మేము పడే వెతలు అన్నీఇన్నీ కావు. ఇంజన్లు, మోటార్లు వేస్తున్నాం. సుదూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చి పంటలకు తడులు అందించుకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి చర్యలు చేపట్టాలి.

# అపూర్వ ఘట్టం

రెండువందల సంవత్సరాలు మనదేశాన్ని ఏలిన శ్వేతజాతీయుల దేశానికి భారత సంతతికి చెందిన రిషి సునాక్ ప్రధాని అయ్యారు. ఒక క్రైస్తవ మెజారిటీ దేశానికి గుళ్ళూ గోపురాలూ సందర్శించే ఒక హిందువు పాలకుడు అయ్యాడు. వ్యాపార వాణిజ్య రంగాల్లోనూ, సాంకేతిక రంగాల్లోనూ భారత మూలాలున్నవారు అత్యున్నత స్థానాల్లో ఉన్నప్పటికీ, బహుళజాతి కంపెనీలకు సీఈవోలుగా ఎదిగినప్పటికీ, బ్రిటిష్ చరిత్రలోనే అతిపిన్నవయస్కుడిగా సునాక్ ఆ దేశానికి ప్రధాని కావడం ఒక చారిత్రక ఘట్టం.టెన్ డౌనింగ్ స్ట్రీట్‌లోకి ప్రవేశిస్తూ చేతులు ఊపుతున్న సునాక్ కుడిచేతికి కట్టివున్న ఎర్రతాడు గురించి బ్రిటిష్ మీడియా విశ్లేషిస్తోంది. దీనికి ముందు ఆయన ప్రసంగిస్తున్నప్పుడు లిజ్ ట్రస్ ఉపయోగించిన పోడియంను కూడా మార్చివేసిన విషయాన్ని మీడియా చెప్పుకుంటోంది. కిందిభాగంలో పలువంకర్లు తిరిగివున్న ఆ పాత పోడియం స్థానంలో నిటారుగా, ఎటువంటి హంగులూ లేని ఓ సాధారణ బల్లను తెచ్చిపెట్టడం సునాక్ నిలకడతనానికి నిదర్శనమని కొందరు అంటున్నారు. ఆయన పాలన ఎలా ఉండబోతోంది? అన్న ప్రశ్నకు స్వపక్ష ఎంపీయే అత్యంత బోరింగ్ పాలన మీరు చూడబోతున్నారు అని సమాధానం చెప్పాడు. ఏమాత్రం ఆకర్షణీయమైన నినాదాలు, నిర్ణయాలకు తావులేని పాలననే దేశ ప్రజలంతా కోరుకుంటున్నారనీ, తామూ దానినే కోరుకున్నందున ఒక కంపెనీ సీఈవోలాగా అహర్నిశలూ పనిచేసే ఒక చేతలమనిషిని ప్రధానిగా ఎన్నుకున్నామని అన్నారాయన. సునాక్ రాక వెనుక ఆర్థికం తప్ప మరే ఎజెండా లేదు. అన్యాధా శరణం నాస్తి అన్నట్టుగా బరిలో ఎవ్వరూ లేకుండా అధికారపక్ష ఎంపీలంతా ఆయనకే పగ్గాలు అప్పగించారు. సునాక్‌కు స్వాగతం చెబుతున్నప్పుడు వారిలో కనిపించిన ఉత్సాహం ఆయనమీద ఉన్న నమ్మకానికి నిదర్శనం. దేశం అత్యంత తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనీ, కఠినమైన నిర్ణయాలు తప్పవని సునాక్ తన తొలి ప్రసంగంలోనే ప్రకటించారు. ఆర్థికమంత్రిగా కరోనా కష్టకాలంలో తాను గతంలో తీసుకున్న కొన్ని కీలకమైన నిర్ణయాలను గుర్తుచేస్తూ, పార్టీ మేనిఫెస్టోకు కట్టుబడతానని హామీ ఇస్తూ, దేశాన్ని ఒడ్డునపడవేస్తానని హామీ ఇచ్చారు. లిజ్ ట్రస్ నిర్ణయాలన్నింటినీ తిరగదోడిన మాజీ ఆర్థికమంత్రినే తన ఆర్థికమంత్రిగానూ ప్రకటించారు.బ్రిటిష్ ప్రజాస్వామ్యాన్ని ఈ ఎన్నిక మరింత ఉన్నతంగా నిలబెట్టింది. శ్వేతజాత్యహంకారం సమసిపోయిందని అనలేం కానీ, బహుళ అస్తిత్వాలున్న వైవిధ్యభరితమైన సమాజం ఎలా ఉండాలనడానికి సునాక్ ఎంపిక ఒక ఉదాహరణ.ఆదిలో బ్రెగ్జిట్, అనంతరం కరోనా, ఇప్పుడు ఉక్రెయిన్ యుద్ధంతో ఆ దేశం తీవ్రంగా దెబ్బతిన్నది. పౌండ్ పతనమైంది, ద్రవ్యోల్బణం అధికమైంది, సామాన్యుడి నిత్యజీవితం దుర్భరమైపోయింది. ఇంధనధరలు హెచ్చి రాబోయే శీతాకాలం భయపెడుతున్నది. ఆర్థికవ్యవస్థలో స్థిరత్వమే ప్రధాన లక్ష్యంగా, ఒక ఆర్థికవేత్తను అతడి మూలాలతో, రంగుతో నిమిత్తం లేకుండా ఆ దేశం తన పాలకుడుగా



ప్రతిష్ఠించుకుంది. నిజజీవిత సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న కష్టాలే ప్రాతిపదికగా నాయకత్వ నిర్ణయం జరిగింది. మనదేశంలోనూ చాలా రంగాల్లో దాదాపు అవే రోగలక్షణాలు కనిపిస్తున్నప్పటికీ, ఇక్కడ భావోద్వేగాలే ప్రధానమై, బహుళత్వంమీదా, వైవిధ్యం మీద నిరంతర దాడి సాగుతూనే ఉంటుంది.కన్సర్వేటివ్ పార్టీ ఆఖరు ఆశ సునాక్. ఆయన ధనికుడనీ, పేదల బాధలు తెలియవన్నది విపక్షం విమర్శ. సునాక్ ప్రమాణం తరువాత కూడా ఎప్పటిలాగానే అది తక్షణ ఎన్నికలు డిమాండ్ చేసింది. ఆర్థికసంక్షోభం నుంచి దేశాన్ని బయటపడవేయడం ఇతడివల్ల కూడా కాదని అంటూనే, సునాక్ రాకతో టోరీలకు రాజకీయంగా కాస్తంత మేలు జరగవచ్చునని విపక్షనాయకులు కూడా ఒప్పుకుంటున్నారు. ఏతావాతా ప్రస్తుతానికి సునాక్ మీద అందరిలోనూ ఎంతోకొంత నమ్మకం కనిపిస్తున్నది. భారతదేశం దివాళా అంచుల్లోకి జారిపోయి, తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నపుడు ఒక మౌనమునిలాగా రంగప్రవేశం చేసి, తన వినూత్నమైన, కఠినమైన నిర్ణయాలతో దేశాన్ని గాడినపడేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ లాగానే సునాక్ కూడా బ్రిటన్‌ను ఉద్ధరించాలని అందరూ ఆశిస్తున్నారు. రాబోయే రెండేళ్ళకాలం సునాక్‌కు అగ్నిపరీక్ష. ఇంతలోగా ఆర్థికం చక్కబడితే, పార్టీలో ఏ ఉపద్రవాలూ చోటుచేసుకోకుంటే సునాక్ నాయకత్వంలో టోరీలు 2025 జనవరి ఎన్నికల్లో నెగ్గవచ్చు, సునాక్ కొనసాగవచ్చు.

## ఆమ్ఆద్మీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నీతిపూడి పుట్టినరోజు వేడుకలు



పి. గన్నవరం: అక్టోబర్27, ప్రజాపాలన ప్రతినిధి:అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ నీతి పూడి రాజా దయాన్చంద్ పుట్టినరోజు వేడుకలు జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కోఆర్డినేటర్ నల్లి శ్రీనివాస్ గారి స్వగృహం నందు గురువారం ఉదయం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ నల్లి శ్రీనివాస్, రాజోలు మండల కన్వీనర్ ఈతకోట కాళేశ్వరరావు,బీర నాగేంద్రబాబు, నల్లి చమిందావాస్, మరియు వారి స్నేహితులు కుసుమ పెరుమాళ్ళ కుమార్ ఎన్నాబత్తుల శ్రీకాంత్ కుసుమ ప్రసాద్ తదితరులు పాల్గొని ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళకి 11 వసారి రక్తదానం చేసిన మక్కపేట యువకుడు,కనగాల హరీష్



జగ్గయ్యపేట అక్టోబర్27 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణం లోని గురువారం నాడు ప్రైవేటు హాస్పిటల్ లో ఒక మహిళకి అత్యవసరంగా ఆపరేషన్ కోసం ఏ పా జిటివ్ రక్తం అవసరమైంది. జగ్గయ్యపేట బ్లడ్ డోనార్ ద్వారా విషయం తెలుసుకున్న హరీష్ వెంటనే స్పం దించి 11 వ సారి రక్తదానం చేసి మానవత్వం చా టుకున్నాడు. షేర్ మహ్మద్ పేటకి చెందిన యువకుడు షే క్ మీరా కూడా రక్తదానం చేయటానికి ముందుకొచ్చా డుదాతల కోసం కందిమళ్ల రాజేష్,కందిమళ్ల రమే ష్ ,బెల్లంకొండ గోపి,భట్టు భాస్కర్,చిత్తలూరి సాయి, నూ కల రవి తదితరులు తోడ్పాటునందించారు.

## 2021 ఖరీఫ్ మిర్చి పంట వేసిన రైతులకు క్రాప్ ఇ న్సూరెన్స్ వెంటనే చెల్లించాలి: శ్రీరాం రాజగోపాల్ తా తయ్య



జగ్గయ్యపేట అక్టోబర్27 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలో టీడీపి జాతీయ కోశాధికారి మాజీ శాసనస భ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు రైతు సంఘం నాయకులతో కలిసి ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ నం దు ఎన్.టి.రామారావు విగ్రహానికి పూలమాలలువేసి అనంతరం మార్కెట్ యార్డులో అగ్రికల్చర్ ఏవో కి మె మోరాండం అందజేయడం జరిగిందిఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూవైఎస్ఆర్ ప్రభుత్వం 2021 లో ప్రకటించిన క్రాఫ్ ఇన్సూరెన్స్ ఎకరాకు 48,329 రూపాయలు జగ్గయ్యపేట నియోజకవర్గం లో మిర్చి పంట వేసినా సుమారు 1500 మంది రైతులకు 18 కోట్ల వరకు రావాల్సి ఉండగా అట్టి నష్టపరిహారాన్ని 2022 అక్టోబర్ వరకు కూడా అంది ఉండలేదు అదే విధంగా 2021 సంవత్సరం మిర్చి పంట వేసి ఆర్ బి కె కేంద్రాల్లో పలు కారణాలవల్ల నమోదు కానటువం టి రైతులు కూడా చాలామంది ఉన్నారని ఆ రైతుల కు కూడా నమోదు చేయించి , మిగిలిన రైతులకు రా వాల్సినటువంటి క్రాప్ ఇన్సూరెన్స్ ను వెంటనే చెల్లిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము లేని ప క్షంలో రైతుల తరపున తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తా మని శ్రీరాం రాజగోపాల్ తా తయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలోరైతుసంఘం నాయకులు కొఠారి సత్యనారాయణ ప్రసాద్, గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), అడుసుమల్లి ప్రభాకర్, జామ ఆనందరావు, ఉయ్యూరి అప్పారావు, చెరుకూరి వా సుదేవరావు, చెరుకూరి సాంబశివ రావు, తెలుగుదేశం పార్టీ లో వివిధ హోదాల నాయకులు, వార్డు కౌన్సిల ర్లు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు

## బాలికల అండర్ 14 క్రీడలను ప్రారంభోత్సవం చేసిన స్థానిక డిఎస్పి నాగేశ్వరరెడ్డి సిఐ కె సతీష్



నందిగామ అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బాలికల విభా గం లోని యోజకవర్గ స్థాయి అండర్ 14 క్రీడలు ప్రారంభం అయ్యాయి ఈ క్రీడలను స్థానిక డిఎస్పి నాగేశ్వరరావు రెడ్డి సిఐ సతీష్ చేతుల మీదగా జెండా ఊపి ప్రా రంభించారు. ప్రారంభించిన అనంతరం ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో సీఐ సతీష్ ఎస్సై పండు దొర ఎస్సై సురేష్ క్రీడల ఇన్చార్జ్ గురు నాథం క్రీడాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు.. వీడియో కాన్ఫరెన్స్‌లో అమలాపురం సబ్ కలెక్టర్, ధ్యానచంద్ర



అమలాపురం:అక్టోబర్27, ప్రజాపాలన ప్రతినిధి :నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు కింద ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ గృహ నిర్మాణం పథకాల కార్యక్రమం అమలులో భాగంగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోనే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత జిల్లా అధికారులను జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా, గ్రామ సచివాలయ స్థాయిలలోస్పందన అర్జీల పరిష్కార సరళిని, రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, గృహ నిర్మాణాలు, రీ సర్వే , టిడ్కో, మధ్యతరగతి ఆదాయ వర్గాల లబ్ధిదారులకు బ్యాంకర్ల సమన్వయంతో రుణాలు మంజూరు, అసైన్డ్ భూముల ఇళ్ల స్థలాల పంపిణీ, రక్తహీనత, తీవ్ర పోషకాహార లోపాలు సరిదిద్దడం వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులనుద్దేశించి మాట్లాడుతూ స్పందన అర్జీల తీసుకునే సమయం లోను, పోస్ట్ చేసే సమయంలోను, క్షేత్ర స్థాయిలో విచారణ సమయం లోను అర్జీదారులతో దిగిన ఫోటోల ను స్పందన యాప్లో అప్లోడ్ చేయా లని ఆదేశించారు. అదేవిదంగా గడ ప గడపకు మన ప్రభుత్వం పథకం లో భాగంగా చేసిన పనులు అప్లోడ్ చేస్తూ ఆయా పనుల మంజూరుకు చర్యలు గైకొనాలన్నారు. ప్రతిరోజు కొంత సమయాన్ని ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై కేంద్రీ కరిస్తూ ముందుకు సాగాలన్నారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేసి డిసెంబర్ నాటికీ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలనిఆయన సూచించారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేస్తూ భూ యజమానులకు హక్కు పత్రాలు యూనిక్ ఐడి నెంబర్తో అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. జగనన్న కాలనీల లేఅవుట్లో చదును పనులు పూర్తిచేసి అంతర్గత అప్రోచ్ రోడ్లు కల్వర్టుల నిర్మాణాలు, విద్యుత్ సరఫరా తాగునీటి సరఫరా వంటి మౌలికసదుపాయాలు దశలవారీగా లేఔట్లలో కల్పిస్తూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదే విధంగా లేఅవుట్ల వారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చింది ఇంకెన్ని ఇళ్ల స్థలాల పట్టాలు పెండింగ్లో ఉన్నాయని తదితర అంశాలను జిల్లాల వారీగా ఆయన అడిగి తెలుసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా పనులను ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ యాప్ ద్వారా ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఐ సి డి ఎస్ పి డి సత్యవాణి,పంచా యితీరాజ్ ఎస్ ఇ చంటిబాబు వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు వై ఆనంద కుమారి, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస్, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్ డిపిఓ వి కృష్ణకుమారి,సి పి ఓ వెంకటేశ్వర్లు,డిఎంహెచ్ఓ సిహెచ్ .వి భరత లక్ష్మి, డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి సహాయ కమిషనర్ ఆఫ్ లేబర్ నాగలక్ష్మి ,సర్వే విభాగం ఏడి గోపాలకృష్ణ జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జునరావు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఏడి విశాలాక్షి, జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి కె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడు సైతం మానవ హక్కుల పై అవగాహన కల్పించాలి

### పార్స్ స్టేట్ కో ఆర్డినేటర్ రవికుమార్




గుంటూరు ,సామాన్యుడు ఇప్పటికీ మానవ హక్కులు ఉల్లంఘన జరుగుతుందని పార్స్ (పూలే,అంబేడ్కర్ రాజ్యాధికార సమితి పార్టీ) రాష్ట్ర కోఆర్డినేటర్ అయిన రిటైర్డ్ డిఎస్పీ రవికుమార్ పేర్కొన్నారు.గురువారం నాడు గుంటూరు లోని నగరం పాలెం దగ్గర గల చర్చి కాన్ఫరెన్స్ హాలులో లివరల్డ్ హుమాన్ రైట్స్ కౌన్సిల్లి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశం లో రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసగించారు.ఆయన తన ప్రసంగం లో 31 సం" లు పోలీస్ విభాగం లో సబ్ ఇన్స్ స్పెక్టర్ గా,సర్కిల్ ఇన్స్పెక్టర్ గా,అలాగే లాఅండ్ ఆర్డర్ లో, ఇంటెలిజెన్స్ లో,సీఐడీ లో,స్పెషల్ బ్రాంచ్ లో చివరగా దిశ చట్టం లో పని చేసి సేవలు అందించడం జరిగిందని తెలిపారు.మన భారత దేశం లో ముందుగా పూలే మహానుభావుడు ఆరోజుల్లోనే సామాన్య ప్రజలు సరియైన న్యాయము జరగక దోపిడీకి గురి అయ్యి,మానవ హక్కులు కోల్పోయి అణగ త్రోక్క పడుతున్నారని గ్రహించి మానవ హక్కుల చట్టం తీసుకు రావడం లో ఆయన కృషి ఉందన్నారు.తరువాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో రూపొందించటం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రవికుమార్ తన పదవీవిరమణ చివరలో ఆగస్టులో 2020- 21 సం : లో జరిగిన ఒక మహిళా మర్డర్ కేసు ఘటనలో ప్రత్యేక అధికారిగా నియమిస్తే అయన ఛాలెంజ్ గా తీసుకొని దిశ ఆక్ట్ సహకారం తో ప్రత్యేక దర్యాప్తు చేసి హంతకులకు మరణ శిక్ష పడేటట్లు చెయ్యటం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా దళిత వర్గానికి చెందిన వారు కావటం వలన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేసును దర్యాపు చేసి ప్రశంసలు అందుకోవటం జరిగిందని అన్నారు.కానీ తర్వాత పదవి విరమణ తరువాత ఆ గౌరవం వేరే వారికి దక్కినట్లు పొందడం చాలా భాద కల్గిందని,ఈ విషయంపై అప్పటి ఎస్పీ దృష్టి కి తీసుకు రావడం జరిగిందని అయన జీవిత ఘట్టాలను వివరించారు. తరువాత మరో ముఖ్య అతిధి డాక్టర్ షమ సుల్తాన్ మాట్లాడుతూ.. కరోనా కష్ట సమయం లో చాలా మంది పేద ప్రజలను కాపాడమని అన్నారు.ప్రధానం గా 4 గురు గర్భిణీ స్త్రీలు వారికి కరోనా సోకితే తల్లి బిడ్డలను సురక్షింతంగా కాపాడి వారికి ఏటువంటి హాని లేకుండా చేశానని ఆమె తెలిపారు.చాలా మందికి మహిళలు కు చట్టాలు పై అవగాహన లేక పోవుట వలన చాలా దోపిడీకి గుర్రై తున్నారని వారికి మానవ హక్కుల కౌన్సిల్ లు అవగాహన సదస్సులు పెట్టాలని ఆమె కోరారు.తొలుత ఆంధ్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ అశోక్,జాతీయ నాయకులు రాష్ట్ర కమిటీ నాయకులు వారి అనుభవాలను భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు.అనంతరం వివిధ విభాగాలలో సేవలు చేసిన వారికి మేమొంటో లతో సత్కరించారు.

## మా రిజర్వేషన్లను హరించవద్దు: ఎస్టీ సంఘాల నాయకులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): నర్సరావు పేట:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో ఎస్టీ లకు ఉన్న 6శాతం రిజర్వేషన్లను హరించి వేసేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక యడ్లపాడు మండల అధ్యక్షులు వి. శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూవాల్మీకి, బోయలను ఇతర సామాజిక వర్గాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు 52వ జీవోను విడుదల చేయడమే కాకుండా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆనంద్ శామ్యూల్ తోకూడిన ఏకఅభ్య కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివలన ఎస్టీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్టీ ప్రజలు అభివృద్ధి చెందలేదని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు.36 తెగలు ఉన్న గిరిజన జనాభా మొత్తం 32 లక్షల మందిఉన్నారని, 40 లక్షల పైచిలుకు ఉన్న జనాభా అయినటువంటి వాల్మీకి ,బోయ, బెంతు,ఒరియా కులస్తులను ఎస్టీ జాబితాలో ఏ విధంగా కలుపుతారని ప్రభుత్వంపై పలుప్రశ్నలు సంధించారు. అభివృద్ధి చెందిన వారిని ఎస్టీ జాబితాలో కలపడం వలన ఎస్టీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కేతావతు పాండు నాయక్, సుగాలి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాయక్, మాజీ సైనిక ఉద్యోగులు మంత్రు నాయక్, ఎస్టీ నాయకులు, దేవర డేవిడ్, ఉయ్యాల బలరాం, పోకల పాపారావు, పి. శివ శ్రీను, నాగేశ్వరావు నాయక్,బి.రవినాయక్,ఆర్. శ్రావణ్ నాయక్,బి. బంగారు నాయక్, తో పాటు పల్నాడు జిల్లా ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టం గడువు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 27 ( ప్రజా పాలన ప్రతినిధి):ఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళిక చట్ట గడువు పెంచేలా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుకు వినతి పత్రం సమర్పించిన డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రవేష్ కుమార్ దళిత,గిరిజనుల అభివృద్ధి కొరకు 2013వ సంవత్సరంలో అమలులోకి వచ్చిన ఉప ప్రణాళిక చట్టం ప్రయోజనాలు ఇప్పటికీ దళిత,గిరిజనుల దరి చేరలేదని ఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళిక చట్టం గడువు వచ్చే ఏడాది జనవరితో ముగియనుండటంతో మరో పది సంవత్సరాల కాలం పొడిగించే విధంగా కృషిచేయాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ మరియు కమిటీ సభ్యులు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ను నరసరావుపేటలోని ఎంపీ కార్యాలయంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక చట్ట గడువును మరో పది సంవత్సరాలు గడువు పెంచాల్సిన అవసరముందని గడువు పెంచాల్సిన ఆవశ్యకతపై పార్లమెంట్ లో మాట్లాడి గడువును పెంచేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూచిపూడి చంద్రశేఖర్,డీబీహెచ్ పీయస్ నాయకులు పి.సతీష్ ,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కును లబ్ధి దారునకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతిని ధి:పట్ట ణశివారు మిట్టగూడెం బజార్ కు చెందిన వేముల గో పీకి ముఖ్యమంత్రి సహాయనిధి( సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వవిప్ శాసనసభ సభ్యు లు సామినేని ఉదయభా ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వైసీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## గంటి పెద్దపూడి రోడ్డు పనులను పరిశీలించిన, జెడ్పీ చైర్మెన్ విప్పర్తి వేణు గోపాల్



పి. గన్నవరం:అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి :పి గన్నవరం నియోజకవర్గంలో, పి గన్నవరం నుంచి గంటి పెదపూడి వెళ్లే రోడ్డు పనుల గత వారం రోజుల నుంచి జరుగుతున్నాయి. ఆ రోడ్లు పనులను ఈ రోజు గురువారం సాయంత్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ.. త్వరత్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ లను చైర్మెన్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లోబీ ఈకార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచ్ శ్రీమతి బొండాడ నాగమణి, మరియు వై.యస్.అర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గోదావరిపై బ్రిడ్జి నిర్మాణం పట్టణం మీదుగానే చేపట్టాలి



నరసాపురం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :గోదావరి నదిపై నరసాపురం – సఖినేటిపల్లి ల మధ్య నిర్మించనున్న బ్రిడ్జిని నరసాపురం పట్టణం మీదుగా నిర్మాణం చేపట్టి నరసాపురం పట్టణ అభివృద్ధికి కృషి చెయ్యాలని, స్థానిక 31 వ వార్డు చినమామిడిపల్లిలో రైల్వే గేటువద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు గురువారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాధవనాయుడు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలను కలుపుతూ గోదావరిపై నిర్మించనున్న బ్రిడ్జిని 2018లో అప్పటి కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరి మంజూరు చేసిన ప్లాన్ ప్రకారం నరసాపురం పట్టణం మీదుగా నిర్మించాలని దీనివలన పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ కు వివరించారు. జిల్లాకేంద్రం భీమవరానికి, మెడికల్ కాలేజీ పాలకొల్లుకు తరలిపోవడంతో నరసాపురం ప్రాంతం అభివృద్ధిలో మరింత కృంగిపోయిందని ఆయన అన్నారు. వశిష్ట బ్రిడ్జి నిర్మాణం నరసాపురం పట్టణం మీదుగా కొనసాగితే ఈ విధంగానైనా పట్టణం అభివృద్ధి చెందుతుందని ఉభయ జిల్లాల వ్యాపారస్తులతో ఇరు ప్రాంతాలలో వ్యాపార లావాదేవీలు జరుగుతాయని ఆయన అన్నారు. దీనితో వ్యాపారాలతో పాటు ఈప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని రాజుల్లంక మీదుగా బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇరు ప్రాంతాల ప్రయాణికులకు సుమారు 15 కిలోమీటర్లకు పైగా దూరం పెరుగుతుందని పట్టణం మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వలన రేవులో పంటు ప్రయాణానికి కూడా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మాధవ నాయుడు నిర్మల సీతారామన్ కు వివరించారు. బ్రిడ్జి కొత్త మార్గం వలన భూసేకరణ అధికంగా చేయవలసి ఉందని ఈప్రాంతాలలో భూమి అధికధరల వల్ల గతంలో ప్రతిపాదించిన ప్లాను కన్నా అధిక ఆర్థికభారం ప్రభుత్వంపై పడుతుందని తెలిపారు. దీనిపై కేంద్రమంత్రి పరిశీలించి ఈప్రాంత ప్రజలకు మేలు జరిగేలా చూడాలని మాధవ నాయుడు కోరారు. అనంతరం స్థానిక చినమామిడిపల్లి రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ కేంద్రమంత్రికి అందజేశారు. రైల్వే గేట్ వద్ద రహదారిని శాశ్వతంగా మూసివెయ్యటంతో గేటు అవతలి వైపువున్న హైస్కూల్ విద్యార్థులు చుట్టూ తిరిగి వెళ్ళవలసి వస్తుందని ఈ ప్రాంత రైతులు ప్రతిరోజూ రెండు మూడు సార్లు గేటు అవతల ఉన్న పంటపొలాలకు వెళ్ళాలంటే నాలుగైదు కిలోమీటర్లు నడిచి వెళ్ళవలసి వస్తుందని కావున రైల్వే గేటువద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసి ఈప్రాంత ప్రజల సమస్యను పరిష్కరించాలని మాధవ నాయుడు కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండేటి రామకృష్ణ, బండారు పటేల్ రాజానాయుడు, మాజీ వైస్ ఎంపిపి అంద్రాజు రామన్న, కొట్టు పండు, రేవు ప్రభుదాస్, కొల్లాటి హరి, కొండేటి శ్రీను, నడిపూడి కృష్ణ, రెడ్డిం శ్రీను, అడిదెల డానియల్, బెజవాడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజులు గా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిది:తెలు గుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ కి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ , తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, పేదవారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా 99 రోజులు నుం డి అన్న క్యాంటీన్లో నిరుపేదలకు కడుపునిండా అన్నం పెడుతున్నారు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్య క్షురాలు, 10 వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబసభ్యులుఅన్నాక్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఅన్నా క్యాంటీ న్లో ముందుగా కేక్ కటింగ్ చేసినా అనంతరంఈ అన్న దాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు విజయవా డ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం ర ఘురాం , టీడీపి జాతీయ కోశాధికారి మాజీ ఎ మ్మె ల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , కన్నెబోయిన కు టుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కా ర్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు కౌన్సి లర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి



భీమవరం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో రూ. 1.25 కోట్ల ఎంపిలాడ్స్ నిధులతో నిర్మించిన రాపిడ్ శాండ్ ఫిల్టర్ కేంద్రాన్ని గురువారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం నీటిశుద్ధి కేంద్రం పనితీరును పరశీలించారు. సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించిన కేంద్రమంత్రి అదే ప్రాంగణంలో వున్న మంచినీటి చెరువును సందర్శించి, కొబ్బరి మొక్కని నాటారు. ఈ మంచినీటిశుద్ధి కేంద్రందద్వారా వీరవాసరం మండలం మత్స్యపురి, గొడివారి ఆదిఆంధ్రపేట గ్రామాలలోని 1,110 కుటుంబాలకు శుద్ధిచేసిన త్రాగునీటి సరఫరా చేయనున్నారు. ఈ నిధులను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఎంపిలాడ్స్ నుండి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ షంషేర్ సింగ్ రావత్, ఆర్థిక శాఖ సెక్రటరీ కె.వి.వి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ జె.వి మురళి, భీమవరం ఆర్డీవో దాసిరాజు, మత్స్యపురి సర్పంచ్ కారిపల్లి శాంత ప్రియ పండు, జడ్పిటిసి జి. జైప్రకాష్, ఎంపీటీసీగోడిఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

## రైతులు ఇరిగేషన్ శాఖ అధికారిక అధికారులతో స మావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట 27 అక్టోబర్ ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణంలో పులిచింతల గెస్ట్ హౌస్ లో గండ్రాయి బ్రాంచ్ సాగర్ కాలువ ఆయకట్టు రైతులతో,ఇరిగేషన్ శాఖ అ ధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామి నేని ఉదయభానుసమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీ రు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ్ శేఖర్,పట్టణ యువజన నాయకులు ఆవాల భవాని ,మాజీ నీటి సంఘ ఉపాధ్యక్షులు ముండ్లపాడు వా సు,మాజీ నీటి సంఘం అధ్యక్షులు నరసాని రాంబా బు,వివిధ గ్రామాల రైతు నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,అధికారులు ఎన్ఎస్పి ఈఈ శ్రీనివాస్ ,పులిచింతల ఈఈ శ్యామ్ ప్రసాద్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కాల అమ్ముతూ నేరం చేసి పట్టుబడితే ఎమ్మెల్యే మీద నిందలా..?

### వైఎస్ఆర్సిపి మహిళా సంఘ అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి)గుట్కాలు అమ్ముతూ నేరం చేసి పట్టుబడితే ఎమ్మెల్యే మీద ఆరోపణ చేయటం సరైన పద్ధతి కాదని వైఎస్సార్సీపీ మహిళా సంఘం అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా అన్నారు. గురువారం వైఎస్ఆర్సిపి మహిళ సంఘం అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా మాట్లాడుతూ నరసరావుపేట ఎంఐఎం పార్టీ అని చెప్పుకొని తిరుగుతున్నటువంటి టిడిపికి కొమ్ము కాస్తున్న షేక్ మస్తాన్ వలి అక్రమంగా గుట్కాలు అమ్ముతూ నేరం చేస్తూ పట్టుబడితే టిడిపి వారితో కొమ్ముకాస్తున్న కొంతమంది ఎంఐఎం పార్టీ నేతలు టిడిపి వాళ్ళతో కలిసి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసురెడ్డి మీద దుష్ప్రచారాలు చేస్తునందున మా ముస్లిం మహిళల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ వైసిప మహిళా నాయకురాలు బాజి 6 వైసిపి నాయకురాలు. , సైదాబి (32 వార్డు వైసిపి మహిళా నాయకురాలు , జరినా (4మార్డు వైసిపి నాయకురాలు) కారుమంచి మీరాభి (31వ వార్డు నానుకురాలు , జేహర (4వ వార్డు వైసిపి నాయకురాలు) . నసీమా (వైసిపి నాయరాలు) ఆదితర ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాల శొంటీయం నందు రక్తదాన శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి : శొంటీయం ఆనందపురం మండలంలో నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులచే రక్తదాన శిబిరాన్ని కాలేజీ ప్రాంగణంలో కాలేజీ డైరెక్టర్ మురుగదాస్ ఏర్పాటు చేశారు ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ శిబిరంలో కాలేజీ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 110 మంది కాలేజీ విద్యార్థినీ ,విద్యార్థులు రక్తదానం చేశారని డైరెక్టర్ మురగదాస్ తెలిపారు ఆయన మాట్లాడుతూ రక్తదానం ఒక బాధ్యతగా తల్లి జన్మనిస్తే మరుజన్మ మళ్ళీ రక్తదానం చేసేవారే అని విద్యార్థిని విద్యార్థులని కొనియాడారు ఈ రక్తదానం అనేది మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా చేయచ్చని ఈ రక్త దానం చేయడం వల్ల శరీరంలో ఉండే పాత రక్త కణాలు పోయి కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయని రక్తదానం అనేది 18 ఏళ్ల వయసు నుంచి 60 ఏళ్ల వయసు వచ్చేవరకు ఇప్పుడున్న యువతకి ముఖ్యంగా చెప్పేది విద్యార్థులు బైకు రైడ్ అని అతివేగంతో ప్రమాదాలు గురవుతున్నారని అటువంటి సమయాల్లో స్పందించి రక్తదానం చేయాలని గర్భిణీ స్త్రీలకు గుండె ఆపరేషన్ వారికి సకాలంలో రక్తం అందించే విధంగా మీరు ఎప్పుడు ముందుండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ప్రసాదరాజు, ట్రెజరర్ కనకరాజు, డీన్ డాక్టర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలను ప్రారంభించిన, జడ్పీటిసి సభ్యులు గెడ్డం సంపత్ మాష్టారు



ఉప్పలగుప్తం:అక్టోబర్27, ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామ, మండల పాఠశాల ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్, ఆధ్వర్యంలో జరుగు ఆటల పోటీల ను , స్థానిక మండలం జడ్పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ , ఎమ్ పి టి సి, సభ్యులు దేశంశెట్టి నాగ రత్న కుమారి సోసైటి అద్యక్షులు సిరంగు సత్తి రాజు , పెయ్యల రమణ ,యస్ యమ్ సి చైర్మన్, మరియు పాఠశాల ప్రదానోపాద్యాయులు సత్యకృష్ణ , ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## విక్టర్ ప్రసాద్ ని వెంటనే సస్పెండ్ చేయాలి: మహాత్మా గాంధీ అభిమానుల ఆందోళన



మచిలీపట్నం టౌన్ : అక్టోబర్ 27 ప్రజాపాలన: మహాత్మా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్.సి. కార్పొరేషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ని వెంటనే సస్పెండ్ చేయాలని, పెద్ద ఎత్తున నగరంలో గురువారం నిరసన తెలిపారు. స్థానిక గొడుగుపేట కోటి సెంటర్ వద్ద గల మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు వద్ద పలువురు నాయకులు పాలాభిషేకం చేశారు. స్థానిక గొడుగు పేట కోటి సెంటర్ వద్ద మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు కి పలువురు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ ఎస్.సి.కార్పొరేషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ మహాత్మా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే వై.సి.పి.ప్రభుత్వం సస్పెండ్ చేయాలన్నారు. ఎస్.సి.కార్పొరేషన్ చైర్మన్ గా విక్టర్ ప్రసాద్ ని ఎన్నుకున్నన్ దుకు, మచిలీపట్నం వాస్తవ్యులు అయినం దుకు మేమంతా గర్వపడ్డమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అన్నం శ్రీ ఆనంద్,దింటకుర్తి సుధాకర్, అనిత, ఇలియన్ పాషా, పి.వి. ఫణి కుమార్, గాదె వెంకట రమణ, బి.జే.పి. నాయకులు డి.శ్రీరామచంద్ర మూర్తి, నాలి సూరి బాబు,వి. విజయ్ కుమార్, పెద్ద ఎత్తున గాంధీ అభిమానులు పాల్గొని నిరసన తెలిపారు.

## సంక్షేమం -అభివృద్ధికి సమ ప్రాధాన్యం:"ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని 10 వ వార్డు పరిధిలో గురువారం ఉదయం గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ –ప్రభుత్వ పనితీరును వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క అర్హు లందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుండటంతో పా టు మరోవైపు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపాలన సాగిస్తున్నారనిమూ డేళ్ల పాలనలో విద్య –వైద్యం –వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారన్నారు, మహిళలు ఆర్థికంగా ఎదిగేం దుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ,ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు చే స్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మేస్థితిలో లేర ని తెలిపారు ,ప్రతి పట్టణం– ప్రతి గ్రామం బాగుండాల నే తపనతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంచ లనాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు , పట్ట ణంలో మూడు దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని సీ ఎం వైఎస్ జగన్ సహకారంతో మూడేళ్ల కాలంలో చే సి చూపించామని చెప్పారు నియోజకవర్గంలో 30 ఏ ళ్ల పాటు ఒకే పార్టీ అధికారంలో ఉన్న పట్టణ అభివృ ద్ధికి చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు ,ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మో హన్ రెడ్డికి అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్ర మంలో నగర పంచాయతీ కమిషనర్ ,ఏఈ , కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది –వాలంటీర్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పా ల్గొన్నారు

## పట్టణంలోని వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించిన స్థానిక డిఎస్పి నాగేశ్వరరెడ్డి సిఐ కే.సతీష్



నందిగామ అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసీపి నాగేశ్వర్ రెడ్డి, సీఐ సతీష్ వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు వ్యాపార సోదరులు దుకా ణాల ఎదుట వాహనాలు నిలుపుదల చేయకుండా చూడాలన్నారుతప్పనిసరిగా ప్రతి దుకాణం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారుదుకా ణాల ఎదుట స్థలం ఏమన్నా ఖాళీగా ఉంటే అక్కడ ఎటువంటి వ్యాపారాలకు ఇవ్వకూడదన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేలా, దొంగతనాలు నివా రించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమాలకు వ్యాపా రులందరూ సహకరించాలన్నారు ముఖ్యంగా ఎవ రైనా ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పు డు తప్పనిసరిగా పోలీసులకు తెలియపరచడంతో పాటు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఉపయోగించు కోవాలన్నారు మీ దుకాణాల ఎదుట చిరు వ్యాపారు లు తోపుడు బండ్లు నిలుపుదల చేయకుండా వ్యా పా రులే జాగ్రత్తపడాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏ చూరి రాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## ప్రత్యర్థుల కుట్రలను ముందుగానే పసిగట్టాలి: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ



ఎన్నికల సమయం దగ్గరపడేకొద్దీ ప్రత్యర్థుల కుయుక్తులు,కుట్రలను ముందుగానే పసిగట్టి దానికి అనుగుణంగా ముందు జాగ్రత్తతో వ్యవహరించాలని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన్ కృష్ణ అన్నారు. స్థానిక నరసరావుపేట పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ గెలుపులో బూత్ కమిటీ ఇన్చార్జ్లే ఎంతో కీలకమని చెప్పారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయని చెప్పారు. బూత్ పరిధిలోని ప్రతి ఓటరునూ కలసి వారి వివరాలను సేకరించాలని చెప్పారు. అంతే గాక టీడీపీ అధికారంలోకి రావటం ఆవశ్యకతను ఓటరుకు వివరించాలన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ అస్తవ్యస్త విధానాలతో పడుతున్న ఇబ్బందులను వివరించటంతో పాటు రాష్ట్రం దివాళా తీస్తున్న విధానాన్ని తెలియజేయాలని చెప్పారు. అధిక వసూలు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ ఆర్ డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు,రాష్ట్ర రైతు కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు,జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు,క్లస్టర్ ఇన్చార్జిలు అబ్బూరి శ్రీనివాస్ రావు,దండ శివరామకృష్ణ,గాడిపర్తిసురేష్ కొవ్వూరి బాబు,కావూరి శ్రీనివాస్ రావు,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మాబు,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిద్దల వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చితిరాల బాబు,పొత్తూరి శ్రీనివాస్ రావు,బాషా,హనుమ ప్రసాద్,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోన రఘుపతిని కలిసిన 10వ వార్డ్ ఇంచార్జ్ ఇనుగులూరి మాల్యాద్రి



బాపట్ల ప్రజాపాలన అక్టోబర్ 27: బాపట్ల శాసనసభ్యులు ఆంధ్ర రాష్ట్ర మాజీ శ్యాసనసభ ఉపసభపతి శ్రీ కోన రఘుపతి విదేశీ పర్యటన ముగించుకొని భగవంతుని దయవలన మంచి ఆరోగ్యంతో సురక్షితం గా స్వగృహానికి చేరిన సందర్భంగా అభినందనలు తెలిపిన ప్యాడిసిన్ పేట10 వార్డు ఇంచార్జ్ ఇనగలూరి మాల్యాద్రి వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గోదావరి ఆశాజ్యోతి దినపత్రికల బ్యూరో చీఫ్ కాంద్రు సురేష్ పి వి రాజ శేఖర్ గుత్తి దేవసహాయం తదితర వైసిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## కట్టలేరు సప్లై ఛానల్ కాలువకి గండి



ప్రజాపాలన ప్రతినిది: తిరువూరు కట్టలేరు సప్లై ఛానల్ కాలువకి గండి ఏర్పడటంతో టేకులపల్లి, చిట్యాల , ఆంజనేయపురం రైతులకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది, తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి ఆదేశాల మేరకు ఈరోజు ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో సప్లై ఛానల్ గండి పూడ్చివేయిస్తున్న పనులను పరిశీలిస్తున్న ఎస్ఎస్ అధ్యక్షులు ముక్కామల సీతారామయ్య, ఆంజనేయ పురం గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు, షేక్ ఇమామ్, భవాని ప్రసాద్ రైతులు శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి ,రంగయ్య, ఏసోబు ,నూకయ్య లస్కర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు పలు గ్రామాల రైతుల సమస్యకు వెంటనే స్పందించిన శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి కి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.

### కారంపూడి మాజీ పంచాయతీ కార్యదర్శి బొగ్గవరపు కాశీ విశ్వనాథంపై విచారణకు ఆదేశించిన పల్నాడు జిల్లా కలెక్టర్...?

కారంపూడి :ఇటీవల కాలంలో డొంక పోరంబోకు భూములకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మాజీ పంచాయతీ కార్యదర్శి కాశీ విశ్వనాథం ఇచ్చారన్న ఆరోపణలు రైతుల నుండి వినిపించడంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శి పై విచారణకు ఆదేశించినట్లు సమాచారం...? కొంతమంది సంబంధిత వ్యక్తుల ద్వారా పంచాయతీ కార్యదర్శి కాశీ విశ్వనాథం భారీ మొత్తంలో డబ్బులు దండుకుని పూర్వీకుల ఆస్తి అని సర్టిఫికెట్ ఇవ్వడంతో కొంతమంది ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలను కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి రైతులు రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకొని రెవెన్యూ అధికారులకు, పత్రిక విలేకరుల ముందు చూపించారు.

## అత్యంత ఘనంగా ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల జన్మదిన వేడుకలు



చీరాల, అక్టోబర్ 27, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ కార్యాలయంలో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ల జన్మదిన వేడుకలను, ముందస్తుగా అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం. శ్రీనివాసరావు అధ్యక్షతన, మున్సిపల్ కౌన్సిలర్లు వైసిపి నాయకులు భారీ గజమాలతో ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లను ఆత్మీయంగా సత్కరించి, ముందస్తు జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేయించి, అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జైసన్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, సూర గాని లక్ష్మి, కంపా అరుణ్, బత్తుల అనిల్ కుమార్, గుంటూరు ప్రభాకర రావు, ఉల్లిపాయల సుబ్బయ్య, మామిడాల రాములు,కో ఆప్షన్స్ సభ్యులు కబీర్, వార్డుల ఇన్చార్జులు మొహిమూద్, సల్లూరి అనిల్, తదితర వైసిపి నేతలు, హాయ్ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సచివాలయాల సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 27: శ్రీ పార్శ్వనాథ స్వామి వారి ప్రార్థనా మందిరాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని దర్శించుకుని , జైన్ సోదరులతో కలిసి పార్శ్వనాథ స్వామి వారికి సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని జైన్ మత పెద్దలు, తమ ఆచారం ప్రకారం ఎమ్మెల్యే కొడాలి నాని ను సత్కరించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఎమ్మెల్యే కొడాలి నాని తో ముచ్చటించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విశిష్టత కలిగిన శ్రీ పార్శ్వనాథ స్వామి వారి దేవాలయాని దర్శించుకొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం, సంతోషకరమని స్వామివారి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. జైన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నానికు మత పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు.

## టిడిపి ఇన్చార్జ్ ఆధ్వర్యంలో మన ఇంటికి మన ముద్దరబోయిన



నూజివీడు అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: చిరు వ్యాపారుల సైతం ఈ ప్రభుత్వంలో బతికే పరిస్థితి లేదని పెరిగిన ధరలతో కొనలేక అమ్మలేక చిరు వ్యాపారులు సతమతమవుతున్నారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు, అన్నారు. నూజివీడు పట్టణంలో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని 14వ వార్డు అంకమ్మ తల్లి గుడి ఏరియాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిరు వ్యాపారులతో ముచ్చటించారు. దీంతో పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నామని తాము ధరలు పెంచి అమ్మితే కొనుగోలు పడిపోతున్నాయని గతంలో 100 రూపాయలు మిగిలితే నేడు 20 రూపాయలు కూడా మిగలడం కష్టంగా ఉందని వారు ముద్దరబోయిన దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముద్ర లోన్లు చిరు వ్యాపారులకు ఇవ్వడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్,కౌన్సిలర్ దాసరి స్వామి , గోల్లు దుర్గాదేవి,మాజి కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీతరావు, బీసీ సెల్ నాయకులు తాళం వెంకటేశ్వరరావు, 14 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు రాజు,లాగు కుమార్ బాబు, మరీదు నాగేంద్ర రావు, ఏడుకొండలు,రాయి రంగారావు, ఆలూరి నాగేశ్వరావు, కాటూరి దుర్గాప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా నిలయంగా ఆంధ్రప్రదేశ్: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమేనని వారిని బాగా చదివిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుని మన కుటుంబాలకు, మన ప్రాంతాలకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకువస్తారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని విద్యా%శీ%ధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. గురువారం భీమవరం మండలం జొన్నలగరువు, తుందుర్రు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు, జొన్నలగరువు చినపేటలో రూ.31 లక్షల నిధులతో నిర్మించబోయే మనబడి నాడు-నేడు ఫేజ్-2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతిగదుల నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, పంచాయతీరాజ్ డిఈ స్వామినాయుడు, వెంప, తాడేరు సొసైటీల అధ్యక్షులు కలిదిండి మురళీకృష్ణ రాజు, ఆరేటి అబ్బులు, జేఈ శ్రీనివాస్, గ్రామ పార్టీల అధ్యక్షులు విప్పర్తి చిన్ని, కోయ నగేష్, మద్దా పౌల్ రాజు, కోయ సంపత్, జవ్వాది సత్యనారాయణ, జద్దు తాతాలు, కొట్టు త్రినాథ్, చీడే భాస్కరరావు, ఆరేటి కాశి, చంద్రం, మద్దా రాజారత్నం, కోరం రాజశేఖర్, కామన నాగేశ్వరరావు, నామన మహేష్, కోమటి రాంబాబు, గొట్టుముక్కల పద్మరాజు, ముద్దల కరుణ్ కుమార్, శ్రీరాంపురం ఫణి రాజు, నల్లం రాంబాబు, అల్లూరి కృష్ణంరాజు, దాట్ల శ్రీనివాసరాజు ,కొల్లి ప్రసాద్, చిన్నమిల్లి వెంకటరాయుడు, చిన్నమిల్లి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల అమానుష ధోరణి కారణంగా మృతి చెందిన వృద్ధ మహిళ ఎల్లమ్మ కుటుంబానికి న్యాయం జరగాలి

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి:రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ అత్యుత్సాహం వల్ల ఓ మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే, మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా ఉద్రిక్తంగా మారింది. పొడుగుపాలెం గ్రామానికి చెందిన సినగం ఎల్లమ్మ ను బుధవారం రెవెన్యూ అధికారులు జెసిబి తో తొక్కెఇంచిన కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం బాధితులకు బాసటగా సిపిఎం ఆధ్వర్యంలో అనందపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎస్ మూర్తి, నాయకులు రవ్వ నర్సింగరావు, నాగరాణి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చేపట్టి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నారు. ఐతే ఇక్కడ 20 కుటుంబాల వరకు పశువులు కాసుకుంటూ గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న మాకు ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇప్పించి పట్టాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మార్వో గారిని అర్ధిస్తున్నం అన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా భరోసా ఇవ్వాలని లేదంటే ఈ ధర్నా ఎక్కడే ఇంకా కొనసాగిస్తామని గ్రామస్తులు, మృతి చెందిన మహిళ కొడుకు అచ్చన్న సిపిఎం నాయకులు ద్వారా కోరడం జరిగింది. ఇప్పటికే అక్కడ ఉంటున్న మిగతా 20 కుటుంబాల వారు రేపు ఇటువంటి పరిస్థితి ఇతరులకు రాకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందిచాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, నిర్లక్ష్యం తో ప్రణ హాని కలిగించిన అధికారులందరి పై చర్యలు తీసుకో వాలని, పోలీస్ సులు కూడా బాధితులకు అండగా ఉండాలని కోరుతున్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి



వేటపాలెం, అక్టోబర్ 27, ప్రజాపాలన : డబల్ సిమెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, చీరాల ఎమ్మె ల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. వేటపాలెం మండలం,కొత్తపేట పంచాయితీలో జడ్పి, యం.పి. పి., పంచాయతీ సమిష్టి నిధులు రు.1కోటి 24లక్షల వ్యయంతో, నిర్మించనున్న డబుల్ సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి, ముఖ్య అతి ధిగా హాజరైన చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి శంఖుస్థాపన చేశారు. ఆత్మీయ అతిథులుగా, బాపట్ల జిల్లా కలెక్టర్ విజ యకృష్ణన్, వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు లు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం అవ్వడం ఆనందకరంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ లు ప్రశంసనీయమన్నారు. వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం. శ్రీనివాసరావు, ఆర్డీవో సరోజిని, డి.ఎస్.పి. పి. శ్రీకాంత్, వేటపాలెం తహసిల్దార్ సంధ్యశ్రీ, చీరాల ఎంపీడీవో నేతాజీ, వేటపాలెం ఎంపీడీవో శర్మ, కార్యక్రమ నిర్వాహకులైన కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు హుమయూన్ కబీర్, త్రివేణి, బాంబే సురేష్, ఆయా శాఖల అధికా రులు, నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణ అత్యవసరం: ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి




చీరాల, అక్టోబర్ 27, ప్రజాపాలన : ఆరోగ్య సంరక్షణ అత్యవసరమని, విద్యలో రాణించాలంటే, ఆరోగ్యాన్ని కూడా సంరక్షించుకోవాలని, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి అన్నారు. చీరాల రోటరీక్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, పాత బైపాస్ రోడ్ ప్రక్కన గల కస్తూర్బాగాంధీ బాలిక కేంద్రీయ విద్యాలయం నందు బాలికలకు డా.ఐ.బాబూరావు,డా.యం.వి.రమణా రావులు నిమోనియా, జలుబు,దగ్గు పరీక్షలు చేసి, ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి విద్యార్థినులకు, తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను వివ రించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు ప్రముఖ హృద్రోగ నిపుణులు డా.ఐ.బాబూరావు, డా.యం.వి.రమణారావు, చీరా ల కృష్ణ మూర్తి, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ సుభాషిణి, నళినీ, బాలికలు, టీచర్స్ పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 27తూర్పుగోదావరి జిల్లా గోకవరం స్థానిక అస్ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని గోకవరం పోలీసులు గురువారం ఎస్ వీ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాజమండ్రి కి చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి, గోకవరం చెందిన రెయిన్బో ఆస్పత్రి వైద్యులు సహకారంతో ఏర్పాటైన ఈ వైద్య శిబిరాన్ని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 1000 మంది రోగులు హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకుని ఉచిత మందులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, గోకవరం ఎస్ఐ శివనాగు బాబు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్ భాష మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన గురజాల ఎమ్మెల్యే కాసు



పల్నాడు జిల్లా గురజాల నియోజక వర్గం : అనారోగ్యంతో మరణించిన వైసీపీ యువ నాయకుడు అన్వర్ భాష మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గారు, మృతుని తండ్రి ,మైనార్టీ నాయకుడు షేక్ వలి గారికి సానుభూతి తెలియజేసి మృతుని పిల్లలను పరామర్శించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గారు, కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు కేవి , కేశవరెడ్డి,గాంధీ, బడేజాని, షేక్ నాగుల మేస్త్రి, కర్ర కోటేశ్వరరావు, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రవీంద్ర గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ ప్రారంభం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి ): నరసరావుపేట పట్టణంలోని స్థానిక పల్నాడు రోడ్ లోని రమాదేవి హాస్పిటల్ దగ్గర నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,పట్టణ ప్రముఖ డాక్టర్లు పాల్గొని రవీంద్ర గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ పల్నాడు ప్రజలు ఆరోగ్య పరీక్షలకు దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి రాకుండా అధునాతనమైన యంత్రాలతో వైద్యం ప్రారంభించారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.

### మనబడి నాడు-నేడు పనులు ద్వారా పాఠశాలలకు మెరుగైన విధానం: ఎమ్మెల్యే కొండేటి



మామిడికుదురు: అక్టోబర్27, ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం నగరం గ్రామపంచాయతీ పరిదిలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల మొల్లేటి వారి మేరక ఈరోజు గురువారం రెండవ దశ మనబడి, నాడు-నేడు పనులను స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, ఏ రాష్ట్రంలో లేని,మనబడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా..ప్రభుత్వ పాఠశాలలను అనేక విధములైన కొత్త మెరుగు లతో తీర్చిదిద్దుతున్నారు అని,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థినులు మంచి మంచి చదువులు చదివి విద్యా లో రాణించాలని, ఈ సందర్భంగా విద్యార్థులను, ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలోస్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ లు ,జడ్పిటిసిలు , విద్యా కమిటీ చైర్మన్ లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ అండ్ డైరెక్టర్లు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



గుడివాడ, ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 27: శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని డివైఈవో వినయ్ కుమార్ తెలిపారు. గణితం మరియు తెలుగు సబ్జెక్టులలో విద్యార్థులకు మరింత ఉత్తమ బోధనలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సరల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ గుడివాడ ఏలూరు రోడ్డు లోని ఫాదర్ బీయంకి పాఠశాలలో నిర్వహించారు. నాలుగు రోజులు పాటు నిర్వహించే ట్రైనింగ్ ప్రోగ్రాంలో మొదటిరోజు డివైఈఓ వినయ్ కుమార్ పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చేశారు. కరోనా నేపథ్యంలో గణితం, తెలుగు సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని డివైఈవో వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.ఎస్.సి శేఖర్ సింగ్, ఆర్పీలు మురళి, అరవింద్ బాబు, రేఖ, జ్వాలా మయూపాధ్యాయులు పాల్గొన్నారు.



## సైలెంట్ గా పని కానిచ్చేస్తున్న ప్రభాస్..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'ఆదిపురుష్' – 'సలార్' – 'ప్రాజెక్ట్ కె' వంటి భారీ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్నారు. 'స్పిరిట్' వంటి మరో పాన్ ఇండియా మూవీ కూడా అతని లైనప్ లో ఉంది. అయితే వీటితో పాటుగా మారుతి దర్శకత్వంలో డార్లింగ్ ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.'రాజా డీలక్స్' అనే టైటిల్ తో ప్రచారం చేయబడుతున్న ఈ సినిమా గురించి ఇప్పటి వరకూ మేకర్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఏ అప్డేట్ ఇవ్వకుండా చడీచప్పుడు లేకుండా సినిమాని లాంచ్ చేశారు. అదే విధంగా సైలెంట్ గా రెగ్యులర్ షూటింగ్ కూడా జరుపుతున్నారని టాక్ వినిపిస్తోంది.ప్రభాస్ – మారుతీల సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో సైలెంట్ గా సాగుతోందని సమాచారం. బుధవారం ప్రభాస్ కూడా చిత్రీకరణలో జాయిన్ అయ్యాడని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో రెగ్యులర్ సీన్స్ షూటింగ్ జరుగుతోందని నివేదికలు పేర్కొంటున్నాయి.ఇకపోతే ప్రభాస్ తో మారుతి ఒక హారర్ కామెడీ థ్రిల్లర్ ని తెరకెక్కిస్తున్నట్లుగా చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తారని.. ముగ్గురు హీరోయిన్లు ఉంటారని టాక్. మాళవిక మోహనన్ – నిధి అగర్వాల్ లతో పాటుగా మరో హీరోయిన్ ని ఎంపిక చేశారని తెలుస్తోంది.సంజయ్ దత్ – బొమన్ ఇరానీ వంటి ప్రముఖ బాలీవుడ్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారని కూడా చెప్పుకుంటున్నారు.

## 'వీరసింహారెడ్డి'లో డబుల్ 'ధమాకా'..ఫ్యాన్స్ కు పూనకాలే..!



ఎన్ బికె107 పేరిట రాబోతున్న నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'వీరసింహారెడ్డి'. 2023 సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఒక స్పెషల్ సాంగ్ మినహా ఈ చిత్రం దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుందని సమాచారం. దీంతో ఈ మూవీ సంక్రాంతి రావడం పక్కా అని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.'వీరసింహారెడ్డి' టైటిల్ కు తగ్గట్టుగానే దర్శకుడు గోపీచంద్ మలినేని ఫుల్ లెన్త్ కామెడీ యాక్షన్ గా సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీలో బాలయ్యకు జోడీగా బ్యూటీఫుల్ హీరోయిన్ శృతిహాసన్ నటిస్తోంది. హనీ రోజ్.. వరలక్ష్మీ శరత్ కుమార్.. దునియా విజయ్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు.బాలకృష్ణ సినిమా అంటే భారీ ఫైట్స్.. యాక్షన్ సన్నివేశాలు ఉండటం కామన్. అయితే ఈ సినిమాలో అంతకు మించి రెండు బిగ్ సర్ ప్రైజ్ లు ఉండనున్నాయట. థియేటర్లలో బాలకృష్ణ ఫ్యాన్స్ ఊర్రూతలూగేలా దర్శకుడు గోపీచంద్ మలినేని రెండు స్పెషల్ సాంగ్స్ ను ఈ సినిమాలో పెట్టినట్లు తెలుస్తోంది.భారత సంతతికి చెందిన ఆస్ట్రేలియన్ మోడల్ చంద్రికా రవి 'వీరసింహారెడ్డి'లో ఓ ఐటమ్ సాంగ్ చేయనుందట. ఈ భామ ఇప్పటికే పలు బాలీవుడ్ కోలీవుడ్ సినిమాల్లో తళుక్కుమంది. తెలుగులోనూ 'చీకటి గదిలో చితకొట్టుడు' మూవీలో గెస్ట్ రోల్ చేసి ఆకట్టుకుంది. తాజాగా 'వీరసింహారెడ్డి'లో ఐటమ్ సాంగ్ చేసే బంపరాఫర్ దక్కించుకుంది. ఈ పాట షూటింగ్ సైతం ఇటీవలే పూర్తయింది.అలాగే శృతిహాసన్.. బాలకృష్ణలపై ఓ స్పెషల్ సాంగ్ పెండింగ్ లో ఉందట. ఈ పాటలో మరో నటిని తీసుకోనున్నారని టాక్. ఇద్దరు ముద్దుగుమ్మలతో బాలయ్య ఆడిపాడుతుంటే ఆ కిక్కే వేరని అంటున్నారు. దీంతో ఆ లక్కీ ఛాన్స్ దక్కించుకునే మరో నటి ఎవరా? అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ స్పెషల్ సాంగ్ మినహా 'వీరసింహారెడ్డి' షూటింగు మొత్తం కంప్లీట్ అయిందని సమాచారం.

## సురేష్ బాబు లైట్ తీసుకోవడం వల్లే ఇలా జరుగుతోందా?

కోలీవుడ్ టాలీవుడ్ లో ఏవీఎం సంస్థ నుంచి సినిమా వస్తోందంటే ప్రేక్షకుల్లో వుండే ఆసక్తి వేరుగా వుండేది. కారణం ఆ సంస్థ నుంచి వచ్చే సినిమాలు నూటికి తొంబై తొమ్మిది శాతం కథా బలమున్న సినిమాలు కావడం.. జనం మెచ్చే సినిమాలు కావడమే. మళ్లీ అలాంటి నమ్మకాన్నే సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. రామానాయుడు నిర్మించే సినిమాలు సొంతం చేసుకున్నాయి. తెలుగు ప్రేక్షకుల్లో ఈ సంస్థ అన్నా ఈ సంస్థ నిర్మించే సినిమాలన్నా ప్రత్యేక ఆసక్తిని చూపిస్తుంటారు.అయితే ప్రేక్షకుల్లో గత కొన్ని దశాబ్దాలుగా ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న సురేష్ ప్రొడక్షన్స్ గత కొంత కాలంగా కళ తప్పుతోంది. గతంలో ఈ బ్యానర్ లో సినిమా అంగే మినిమమ్ హిట్ గ్యారెంటీ.. కానీ అలా జరగడం లేదు. ఒక సినిమా కథని ఓకే చేయాలంటే ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకుని మరీ అన్ని వర్గాలని ఆకట్టుకునే అంశాలు వున్నాయన్న తరువాతే దివంగత నిర్మాత డి. రామానాయుడు ఫైనల్ చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేవారు. కానీ



ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.విక్టరీ వెంకటేష్ నటించిన 'బొబ్బిలిరాజా' సినిమాతో రామానాయుడు వారసుడిగా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన సురేష్ బాబు తొలి అడుగుతోనే బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసకుని ఔరా అనిపించారు. రామానాయుడు వారసత్వాన్ని తనదైన పంథాలో కొనసాగించే వ్యక్తిగా ప్రశంసలు అందుకున్నారు. 'దృశ్యం' రీమేక్ నుంచి ఇతర ప్రొడక్షన్ కంపనీలతో కలిసి సినిమాలు నిర్మించడం మొదలు పెట్టారు. అంత వరకు బాగానే వుంది. కానీ ఈ మధ్యే సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. సురేష్ బాబు లెక్క తప్పుతున్నట్టుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.డి. సురేష్ బాబు నిర్మాతగా రంగంలోకి దిగిన దగ్గరి నుంచి ఆయన జడ్జిమెంట్ కి తిరుగుండేది కాదు.. ఆ యన లెక్క తప్పేది కాదు. కానీ ఈ మధ్య లెక్క తప్పుతోందనే కాబమెంట్ లు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు సురేష్ బాబు సహ నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు బాక్సాఫీస్ దగ్గర నిలబడలేక పోయాయి. రెజీనా నివేదా థామస్ లతో రూపొందించిన 'శాకిని డాకిని' శ్రీసింహ హీరోగా నటించిన 'దొంగలున్నారు జాగ్రత్త' శివ కార్తికేయన్ 'ప్రిన్స్' సినిమాలు ఫ్లాప్ లుగా నిలిచి షాకిచ్చాయి.ఇక ఇందులో 'శాకిని డాకిని' 'దొంగలున్నారు జాగ్రత్త' వంటి సినిమాలని కేవలం ఓటీటీల కోసమే నిర్మించి హడావిడిగా థియేటర్లలో రిలీజ్ చేయడం.. ఆ వెంటనే ఓటీటీలకు ఇచ్చేయడంపై కూడా సురేష్ ప్రొడక్షన్స్ అభిమానులు కౌంటర్లు వేస్తున్నారు.గతమెంతో ఘనమైప కీర్తిని సొంతం చేసుకున్న సంస్థ నుంచి ఇలాంటి సినిమాలేంటీ అని ప్రశ్నస్తున్నారు. అంతే కాకుండా ఓ సినిమా విషయంలో మరీ ముఖ్యంగా స్క్రిప్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకునే సురేష్ బాబు లైట్ తీసుకోవడం వల్లే ఇలా జరుగుతోందా? అని అంతా వాపోతున్నారు. 'రాజమండ్రి రోజ్ మిల్క్' అయినా సురేష్ బాబు సురేష్ ప్రొడక్షన్స్ పై ప్రేక్షకుల్లో నన్నగిల్లుతున్న నమ్మకాన్ని నిలబెడుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.


## సమంత ఆ భయం వల్లే ఈవెంట్ ని క్యాన్సిల్ చేయించిందా?



సమంత నటిస్తున్న లేటెస్ట్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'యశోద'. గత కొంత కాలంగా పలు కారణాల వల్ల వరుసగా రిలీజ్ వాయిదాపడుతూ వస్తున్న ఈ యూవీ ఎట్టకేలకు నవంబర్ 11న భారీ స్థాయిలో వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతోంది. తెలుగు తమిళ భాషల్లో బైలింగ్వల్ మూవీగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీ ద్వారా హరి హరీష్ దర్శకులుగా పరిచయం అవుతున్నారు. శ్రీదేవి మూవీస్ బ్యానర్ పై శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు.చిత్రీకరణ పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీ అవుతోంది. పలు దఫాలుగా రిలీజ్ వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీని ఫైనల్ గా నవంబర్ 11న విడుదల చేస్తున్నామంటూ ఇటీవల చిత్ర బృందం ఈ మూవీ రిలీజ్ డేట్ ని వినూత్నంగా ప్రేక్షకుల చేత ప్రకటించి సినిమా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఈ మూవీ ట్రైలర్ ని గురువారం ఈ నెల 27న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. ఇందు కోసం భారీ ఏర్పాట్లు చేశారు.తెలుగులో విజయ్ దేవరకొండ తమిళంలో సూర్య మలయాళంలో దుల్కర్ సల్మాన్ కన్నడలో రక్షిత్ శెట్టి హిందీలో వరుణ్ ధావన్ ట్రైలర్ ని గురువారం సాయంత్రం 5:36 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు.తెలుగులో విజచ్ దేవరకొండ గెస్ట్ గా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ని ప్లాన్ చేశారట. అయితే సమంత మాత్రం చివరి నిమిషంలో ఈవెంట్ ని క్యాన్సిల్ చేయించిందని తెలుస్తోంది. దీంతో చేసేదేమీ లేక మేకర్స్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ని రద్దు చేసి సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ ని రిలీజ్ చేస్తున్నారట.ఈ మూఈ ప్రమోషన్స్ లో పాల్గొంటానని మేకర్స్ కి మాటిచ్చిన సమంత ఉన్నట్టుండి ఈవెంట్ ని క్యాన్సిల్ చేయడం పలువురని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అయితే సామ్ కావాలనే ఈవెంట్ ని క్యాన్సిల్ చేయించిందని ఈవెంట్ జరిగితే మీడియా అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తోందనే ఇలా చేసిందని అంటున్నారు.

## పాన్ ఇండియా స్టార్ రైటర్ బంపర్ ఆఫర్!

'బాహుబలి' సినిమాతో వరల్డ్ వైడ్ గా దర్శకుడు జక్కన్న ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అ మూవీకి కథ అందించిన స్టార్ రైటర్ రాజమౌళి ఫాదర్ వి. విజయేంద్రప్రసాద్ కూడా రాజమౌళి తరహాలోనే పాన్ ఇండియా వైడ్ స్టార్ రైటర్ గా పాపులర్ అయ్యారు. ఈ మూవీ తరువాత బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ తో చేసిన 'భజరంగీ భాయ్జాన్' విజయేంద్ర ప్రసాద్ కు బాలీవుడ్ లో భారీ పాపులారిటీని తెచ్చిపెట్టింది.రీసెంట్ గా తమిళనాడు నుంచి బీజేపీ ఆయనని రాజ్య సభ సభ్యుడిగా నామినేట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాజ్య సభ సభ్యుడిగా విధులు నిర్వహిస్తూనే విజయేంద్ర ప్రసాద్ పలు సినిమాలకు కథలు అందిస్తున్నారు. అంతే కాకుండా విశ్వహిందూ పరిషత్ పై వెబ్ సిరీస్ ని కూడా త్వరలో చేయబోతున్న విషయం తెలిసిందే. సీత ద ఇన్ కార్నేషన్ అపరాజిత అయోధ్య పవన్ పుత్ర భాయిజాన్ వంటి సినిమాలకు కథలు అందిస్తున్నారు.అంతే కాకుండా 'విక్రమార్కుడు 2' కథని కూడా సిద్ధం చేశారు. త్వరలో మరిన్ని కథలని సిద్ధం చేస్తున్నారట. ఇదిలా వుంటే విజయేంద్ర ప్రసాద్ ఇతర దర్శకులకు బంపర్ ఆఫర్ ప్రకటించినట్టుగా



తెలుస్తోంది. ఇంత వరకు విజయేంద్ర ప్రసాద్ కథలని రాజమౌళికి మాత్రమే ఇచ్చేవారు. కానీ ఇప్పుడు అలా కాకుండా ఇతర దర్శకులకు కూడా తన కథలని ఇవ్వాలనే ఆలోచనలో వున్నారట.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


## మరోసారి గొప్ప మనస్సును చాటుకున్న సూపర్ స్టార్..!



టాలీవుడ్ లోని టాప్ స్టార్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. నెంబర్ వన్ రేసులో మహేష్ బాబు ఎప్పుడో చేరిపోయాడు. గత కొన్నేళ్లుగా మహేష్ బాబు వరుస హిట్లతో దూసుకెళుతూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాడు. 'భరత్ అనే నేను'.. 'మహర్షి'.. 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలతో మహేష్ బాబు హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది 'సర్కారు వారి పాట'తో మరో సాలిడ్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాలో మహేష్ బాబును దర్శకుడు పరశురాం సరికొత్త లుక్కులో చూపించారు. రోజురోజుకీ మహేష్ బాబు అందం పెరగడమే గానీ తగ్గదు అన్నట్లుగా ఈ మూవీలో ఆయన కన్పించారు. మహేష్ కు జోడీగా 'మహానటి' కీర్తి సురేష్ నటించింది.వీరిద్దరి కాంబినేషన్లో తొలిసారి వచ్చిన సినిమానే బాక్సాఫీస్ ను షేక్ చేసింది. దీంతో అటూ కీర్తి ఫ్యాన్స్.. ఇటూ మహేష్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఈ మూవీ తర్వాత దర్శకుడు త్రివిక్రమ్ తో కలిసి 'ఎస్ఎస్ఎంబీ28' సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాను 2023 ఏప్రిల్ 28న విడుదల చేయనున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు.ఇకపోతే మహేష్ బాబు తన సంపాదనలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు.

ఇప్పటికే అనేక మంది చిన్నారులకు మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు చేయించి వారందరికీ కొత్త జీవితాన్ని ప్రసాదించారు. దీంతోపాటు తాను గతంలో దత్తత తీసుకున్న బుర్రిపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించారు.తాజాగా మరోసారి మహేష్ బాబు తన గొప్ప మనస్సును చాటుకున్నారు. బుర్రిపాలెం గ్రామంలోని సర్కారు బడిలో డిజిటల్ లెర్నింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహేష్ బాబు ఫౌండేషన్ సహాయం అందించింది. ఈ విషయాన్ని బుర్రిపాలెం పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సోషల్ మీడియా ద్వారా పంచుకొని మహేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఈ న్యూస్ తెలుసుకున్న అభిమానులు తమ హీరో చేసిన పనికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెటిజన్లు సైతం మహేష్ బాబు నిజంగా సూపరహీరో అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో ఈ ట్వీట్ కాస్త నెట్టింట్లో వైరల్ గా మారింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com